

-తొలిసారిగా క్లిష్టమైన ఆర్థోస్కోపిక్ శస్త్రచికిత్స విజయవంతం

-వైద్య బృందానికి ఎమ్మెల్యే విజయరమణ రావు అభినందనలు

మిగతా 8లో...

## పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో అధునాతన వైద్య సేవలు

జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల -పెద్దపల్లి
ఆదివారం 28-12-2025 పేజీలు : 11



## కమిషనరేట్ పరిధిలో గణనీయంగా నేరాలు తగ్గాయి

ప్రజా భద్రత, నేర నియంత్రణలో పోలీసుల పనితీరు మెరుగుదల

రామగుండం సిపి కిషోర్ ఝా

పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), డిసెంబర్ 27: 2025 సంవత్సరంలో రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో లాభం కోసం హత్యలు, దోపిడీలు, పగలు-రాత్రి గృహాల్లో జరిగే దొంగతనాలు, హత్యకు సమానమైన నేరాలు, అల్లర్లు, అత్యాచారాలు, మోసాలు, హత్యాయత్నాలు వంటి ప్రధాన నేరాలు గత సంవత్సరం 2024తో పోలిస్తే గణనీయంగా తగ్గాయని పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. ఇది సమర్థవంతమైన ముందస్తు పోలీసింగ్, పటిష్టమైన నిఘా వ్యవస్థ, సాంకేతిక పరిజ్ఞాన వినియోగం, శాఖల మధ్య మెరుగైన సమన్వయం వల్ల సాధ్యమైందని పేర్కొన్నారు.

మిగతా 5లో...

# ఏడాదంతా స్థానిక ఆశలే..



కరీంనగర్ బ్యూరో : ఏడాదంతా 'స్థానిక' ఎన్నికల ఆశలతోనే రాజకీయ నేతలు ఎదురుచూడాల్సి వచ్చింది. కరీంనగర్ జిల్లాలో ఈ ఏడాది జనవరి 25న మున్సిపాలిటీల పాలకవర్గాల గడువు ముగిసి ప్రత్యేక అధికారుల పాలన మొదలైంది. అంతకుముందు ఏడాదిలోనే పంచాయతీ, పరిషత్ పాలకవర్గాల కాలం ముగిసింది. ఎమ్మెల్సీ ఎన్నికలు హడావుడి పెంచింది. ఇదే క్రమంలో ఈ సంవత్సరం స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహిస్తారని ప్రభుత్వ నుంచి తరచూ వచ్చిన సంకేతాలు కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ ఆశావహులు ఎన్నో ఆశలతో ఎదురుచూసినా చివరకు పంచాయతీ ఎన్నికలకే పరిమితమైంది. ప్రధాన పార్టీలు, వామపక్ష పార్టీల నిరసనలు ఆందోళనతో 2025 సంవత్సరం గడిచిపోతున్న కాల గమనంలోకి వెళ్తే.. కాంగ్రెస్ పార్టీ శాసనసభ ఎన్నికల సమయంలో బీసీ రిజర్వేషన్ల పెంపు హామీ నిలబెట్టుకునే ప్రయత్నం ఈ సంవత్సరం చేసింది. పంచాయతీ, జిల్లా పరిషత్, మండల పరిషత్, జడ్పీటీసీ, ఎంపీటీసీల రిజర్వేషన్లను 42 శాతం బీసీలకు కేటాయిస్తూ ముందుకు సాగింది. అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొంది గవర్నర్, రాష్ట్రపతి వద్దకు పంపిన పెండింగ్‌లోనే ఉండిపోయింది. జీవో ద్వారా బీసీ రిజర్వేషన్లు కల్పిస్తూ ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేసింది. నామినేషన్ల ప్రక్రియ మొదలైన రోజునే హైకోర్టు జోక్యంతో ఎన్నికలు వాయిదా పడ్డాయి. చివరకు పాత రిజర్వేషన్ల ప్రకారమే పంచాయతీ ఎన్నికల నిర్వహణకు వెళ్లారు. పరిషత్, మున్సిపల్ ఎన్నికలకు నిరీక్షణ మాత్రం మిగిలింది.

## నూతన సర్పంచులకు ప్రభుత్వం అండగా ఉంటుంది

మంత్రి పొన్నం ప్రభాకర్

కరీంనగర్ బ్యూరో,డిసెంబర్ 28 (ప్రజాజ్యోతి): గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనపై నూతనంగా ఎన్నికైన సర్పంచులు ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. శనివారం కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కార్యాలయం (ఇందిరా గార్డెన్స్‌లో నిర్వహించిన కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి నూతన సర్పంచుల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

మిగతా 10లో...



# పేదలకు విశిష్ట సేవలు అందించిన గొప్ప నేత బద్దం ఎల్లారెడ్డి

## సిపిఐ సీనియర్ నేత,మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి



**కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 28( ప్రజాజ్యోతి):** భారత దేశానికి స్వాతంత్ర్యం కావాలని స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొనడమే కాకుండా హైదరాబాద్ సంస్థానంలో నిజాం నవాబుల పరిపాలనను వ్యతిరేకిస్తూ ఉద్యమాలు నిర్వహిస్తున్న బద్దం ఎల్లారెడ్డిని సంకెళ్లతో ఊరేగించినా, జైల్లో నిర్బంధించిన మొక్కవోని ధైర్యంతో అనేక పోరాటాలకు నాయకత్వం వహించిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట సేనాని, కరీంనగర్ మొట్టమొదటి పార్లమెంటు సభ్యుడుగా, బుగ్గారం ఇందుర్తి శాసనసభ్యులుగా, రాజ్యసభ సభ్యులుగా పేద బడుగు బలహీన వర్గాలకు విశిష్ట సేవలు అందించిన గొప్ప నాయకుడు బద్దం ఎల్లారెడ్డి అని సిపిఐ సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి కొనియాడారు. బద్దం ఎల్లారెడ్డి 46వ వర్ధంతిని పురస్కరించుకొని సిపిఐ కరీంనగర్ జిల్లా సమితి ఆధ్వర్యంలో శనివారం నగరంలోని కోతి రాంపూర్ బైపాస్ రోడ్డులో గల బద్దం ఎల్లారెడ్డి విగ్రహానికి రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కలవేన శంకర్,జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ లతో కలిసి చాడ వెంకటరెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన వెంకటరెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్ సంస్థానాన్ని పరిపాలిస్తున్న నిజాం నవాబు ను, రజాకార్లను,దేశ్ ముఖ్ లను ఎదిరించడానికి, వెట్టి చాకిరి,బానిసత్వం,దోపిడీకి వ్యతిరేకంగా దున్నే వానికి భూమి కావాలని తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి పిలుపునిచ్చిన గొప్ప యోధుడు పోరాట సేనాని బద్దం ఎల్లారెడ్డి అని, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇల్లంతకుంట మండలం గాలి పెల్లి గ్రామంలో జన్మించిన బద్దం ఎల్లారెడ్డి దేశ స్వాతంత్ర్యం కోసం మహాత్మా గాంధీ చేస్తున్న సత్యాగ్రహానికి ఆకర్షితుడై స్వాతంత్ర సంగ్రామంలో పాల్గొని జైలుకెళ్లాడని తెలిపారు. పది లక్షల ఎకరాల ప్రభుత్వ భూమిని పేదలకు పంచడానికి బద్దం ఎల్లారెడ్డి అగ్ర భాగాన నిలిచాడని పేర్కొన్నారు. భారతదేశంలో జరిగిన మొట్టమొదటి ఎన్నికల్లో కరీంనగర్ మొట్టమొదటి పార్లమెంట్ సభ్యులుగా బద్దం ఎల్లారెడ్డి ఎన్నికయ్యారని, ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఇందుర్తి,బుగ్గారం శాసనసభ్యులుగా పని చేశారని, రాజ్యసభ సభ్యులుగా కూడా పనిచేసి ఉమ్మడి జిల్లా సమగ్రాభివృద్ధికిఎనలేనికృషి చేసిన గొప్ప నాయకుడని,ముఖ్యంగా పేద, బడుగు,బలహీన,అణగారిన వర్గాల కోసం వారి సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమించిన మహోన్నతమైన గొప్ప వ్యక్తి బద్దం ఎల్లారెడ్డి అని,అలాంటి నాయకుడి ఆశయాలను,లక్ష్యాలను నేటి తరం పునికి పుచ్చుకొని ముందుకు తీసుకెళ్లేందుకు సీపీఐ శ్రేణులు సిద్ధం కావాలని వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేన శంకర్,జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్,నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి,జిల్లా కార్యవర్గ,కౌన్సిల్ సభ్యులు న్యాలపట్ల రాజు పైడిపల్లి రాజు,కటిక రెడ్డి బుచ్చన్న యాదవ్,మచ్చ రమేష్, కొట్టె అంజలి, బోనగిరి మహేందర్, నగర నాయకులు గామినేని సత్యం,కసిబోజుల సంతోష్ చారి,మాడిశెట్టి అరవింద్,బాకం ఆంజనేయులు,నగునూరి రమేష్, బెక్కంటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో ఉద్యోగులు సక్రమంగా పని చేసినప్పుడు గుర్తింపు విద్యుత్ ఉద్యోగులను సన్మానించిన

## -లక్ష్మీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ రఘునాథ్ రెడ్డి



**చిగురుమామిడి,27 ( ప్రజా జ్యోతి):** మండలం ఇందుర్తి గ్రామంలోని విద్యుత్ సెక్షన్ ఆఫీసులో ఉద్యోగుల బదిలీలు జరగగా శనివారం రోజున గత కొంతకాలంగా కుందుర్తి గ్రామంలో లైనింగ్ ఇన్స్పెక్టర్గా బాధ్యతలు నిర్వహించిన బోనాద్రి రాములు పదోన్నతిపై సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్గా తాడికలకు బదిలీ కాగా అతని స్థానంలో రేకొండ గ్రామ వాస్తవ్యులు నల్లగొండ లైన్మెన్ పదోన్నతి పై ఇందుర్తికి లైన్ ఇన్స్పెక్టర్గా వచ్చిన తీగల రవీందర్ ను ఇరువురు ఉద్యోగులను లక్ష్మీ చారిటబుల్ ఆధ్వర్యంలో ట్రస్ట్ చైర్మన్ సీనియర్ జర్నలిస్ట్ గాదె రఘునాథరెడ్డి సెక్షన్ ఏఈ అన్వేష్ సబ్ ఇంజనీర్ హరీష్ లతో కలిసి బదిలీపై వెళ్తున్న లైన్స్పెక్టర్ బోనాద్రి రాములు నూతనంగా వచ్చిన లైన్ ఇన్స్పెక్టర్ తీగల రవీందర్ శాలువాలతో సన్మానించి అభినందించారు అనంతరం చైర్మన్ గాదె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగులకు బదిలీలు పదోన్నతులు జరుగుతూనే ఉంటాయని ఎక్కడ ఉద్యోగం చేసిన విధులు సక్రమంగానిర్వహించినప్పుడే ఇలాంటి గుర్తింపు లభిస్తుందన్నారు విద్యుత్ ఉద్యోగులు ముఖ్యంగా రైతులకు ఎల్లప్పుడూ గ్రామాల్లో అందుబాటులో ఉండి సేవలందించాలని కోరారు రాములు గత కొంతకాలంగాఇందుర్తి గ్రామంలో రైతులకు సేవలందించడంలో ముందుండేవారని కొనియాడారు ఈ కార్యక్రమంలో లైన్మెన్లు ప్రసాద్ బండి రాజయ్య జేఎల్ఎం రమేష్ చరణ్ బాబురావు ఆఫీస్ సబార్డినేటర్ పోతర వేణి కుమారస్వామి సెక్షన్ విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇక పతంగులతో జర జాగ్రత్త,గొంతులు కోస్తున్న చైనా మాంజాజాగ్రత్త



**వేములవాడ డిసెంబర్, 26:(ప్రజ జ్యోతి:** సంక్రాంతి సమీపిస్తుండటంతో ఆకాశంలో పతంగులు సందడి చేస్తున్నాయి. కానీ ఆ సరదా వెనుక ప్రమాదం కూడా పొంచి ఉంది. అదే చైనా మాంజా. దీనిపై నిషేధం ఉన్నా ఇప్పటికీ యథేచ్ఛగా విక్రయాలు జరుగుతున్నాయి. తాజాగా హైదరాబాద్ శివారు కీసరలో చైనా మాంజా మెడకు తగిలి జశ్వంత్ అనే యువకుడికి తీవ్ర గాయమైంది. బైక్ పై వెళ్తున్న అతడి మెడను మాంజా కోసేయడంతో ఏకంగా 19 కుట్లు పడ్డాయి.రోడ్లపై బైక్ పైప్రయాణించేటప్పుడు మీరూ జాగ్రత్త వహించండి.

# విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద పొంచిన ప్రమాదం



**జమ్మికుంట, డిసెంబర్ 27 ( ప్రజాజ్యోతి ):** జమ్మికుంట మండలం పాపక్కపల్లి గ్రామం నుంచి రాచపల్లి వెళ్లే మార్గంలో ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద పిచ్చి మొక్కలతో ప్రమాదం పొంచి ఉంది. ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ గడ్డి, పిచ్చి మొక్కలు పెరగడంతో ప్రమాదాలు సంభవించేలా ఉందని రైతులు ఆవేదన చెందుతున్నారు. విద్యుత్ అధికారులు ట్రాన్స్ఫర్మర్ల్ చుట్టూ ఉన్న పిచ్చి మొక్కలు ప్రమాదాలు జరగక ఈ తొలగించాలని కోరారు.

# ముస్తాబాద్‌లో పెద్దబావి లిఫ్టింగ్ పైపు మరమ్మత్తు పనులు పూర్తి





**ముస్తాబాద్, డిసెంబర్ 27 ( ప్రజా జ్యోతి):** ముస్తాబాద్ పట్టణంలోని పెద్దబావి నుండి ఊరిలోకి వచ్చే తాగునీటి లిఫ్టింగ్ పైపు ఇటీవల పగిలిపోవడంతో ప్రజలకు తాగునీటి సరఫరాలో ఇబ్బందులు ఏర్పడ్డాయి. ఈ విషయాన్ని గమనించిన మేజర్ గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ తాళ్ల విజయ్ రెడ్డి మరియు 4వ వార్డు మెంబర్ రంజాన్ నరేష్ వెంటనే స్పందించి చర్యలు చేపట్టారు. జెసిబి యంత్రాన్ని తెప్పించి పూడికను తొలగించి, పగిలిన పైపును మరమ్మత్తు చేయించే పనులను స్వయంగా పర్యవేక్షించారు. అధికారులతో సమన్వయం చేసుకుంటూ పనులు వేగవంతంగా పూర్తిచేయించి, తాగునీటి సరఫరా పునరుద్ధరించేందుకు కృషి చేశారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సమస్యను త్వరితగతిన పరిష్కరించినందుకు స్థానికులు ఉప సర్పంచ్ తాళ్ల విజయ్ రెడ్డి మరియు వార్డు మెంబర్ రంజాన్ నరేష్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

# గ్రామ పాలకవర్గాన్ని సన్మానించిన అడ్వకేట్ రాజేశం



**ధర్మారం డిసెంబర్ 27 ప్రజా జ్యోతి న్యూస్):** నంది మేడారం జూనియర్ సివిల్ కోర్టు అడ్వకేట్ ఆకారి రాజేశం బోట్లవనపర్తి గ్రామంలో నూతనంగా ఎన్నుకోబడిన గ్రామ పంచాయతీ సర్పంచ్ సంగ రంజిత్ కుమార్ యాదవ్,ఉప సర్పంచ్ మోటాపలుకుల సత్యనారాయణ,వార్డు సభ్యులు గంగరపు రజలింగు,కొండ్ర బాపు,రెడపాక పుష్పలత వినోద్,రెడపాక శారద శంకర్,రెడపాక లక్ష్మణ్,బోట్ల విజయ లక్ష్మణమూర్తి,సిరికొండ మమత శ్రీనివాస్,గ్రామ పంచాయతీ కార్యదర్శి దాడి సతీష్, కారోబార్ రెడపాక రమేష్ లను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మాడ్రన్ కబడ్డీలో సత్తా చాటిన కరీంనగర్ జట్టు

**కబడ్డీ జిల్లా అధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు**



**జమ్మికుంట,డిసెంబర్27 ( ప్రజాజ్యోతి ):** ఖమ్మం జిల్లా కామేపల్లి లో నిర్వహిస్తున్న మోడ్రన్ కబడ్డీ రాష్ట్రస్థాయి పోటీల్లో కరీంనగర్ జిల్లా జట్టు అత్యుత్తమ ప్రదర్శన కనబరుస్తోందని కబడ్డీ జిల్లా అధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు అభినందించారు. ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర స్థాయిలో జరిగే లీగ్ మ్యాచ్ లలో మొదటి మ్యాచ్ లో సంగారెడ్డి జట్టు పై కరీంనగర్ 48 పాయింట్లతో విజయం సాధించి, రెండవ మ్యాచ్ లో వరంగల్ జట్టు పై 21 పాయింట్ల తో విజయం సాధించరని అన్నారు. రెండు మ్యాచ్ ల్లో జిల్లా జట్టు సభ్యులు కలిసికట్టుగా ఆడి అదుతే విజయాలు సాధించారని కొనియాడారు. రాబోయే మ్యాచ్ లల్లో ఇదే రకమైన ప్రతిభను కనబరుస్తుందనే ఆశాభావం వ్యక్తం చేశారు. అదుతే ప్రతిభ కనబరిచిన కరీంనగర్ జిల్లా జట్టు క్రీడాకారులను మోడ్రన్ కబడ్డీ ఫౌండర్ కోటం రారెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి మావునూరి అంజయ్య, ఉపాధ్యక్షుడు సింగిరెడ్డి తిరుపతిరెడ్డి, మాడ గౌతంరెడ్డి పాల్గొన్నారు.ం

## సాయి మణికంఠ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

**రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపిక**



**ధర్మారం, డిసెంబర్ 27(ప్రజా జ్యోతి న్యూస్):** ధర్మారం మండల కేంద్రంలోని సాయి మణికంఠ మోడ్రన్ హైస్కూల్ కు చెందిన విద్యార్థులు కే.మనోజ్ కుమార్,టి.శ్రీ దీక్షిత శనివారం రోజున రాజన్న సిరిసిల్ల జిల్లాలో నిర్వహించిన ఎస్ జి ఎఫ్ హ్యాండ్ బాల్ ఉమ్మడి జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొని ఈనెల 28వ తేదీ నుండి 29వ తేదీ వరకు నారాయణపేట జిల్లాలో జరగబోయే 69వ రాష్ట్రస్థాయి %ఖ%14 ఎస్జిఎఫ్ హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ జైన సురేష్ కుమార్,మేనేజింగ్ డైరెక్టర్ జైన రమాదేవి తెలిపారు.ఈ సందర్భంగా కరస్పాండెంట్ జైన సురేష్ కుమార్, మేనేజింగ్ డైరెక్టర్ జైన రమాదేవి,పిఈటి సాయికుమార్, ఉపాధ్యాయ బ ృందం విద్యార్థులను అభినందించారు.

## బాల్యవివాహాలు చట్టరీత్యా నేరం

**జిల్లా కోఆర్డినేటర్ దయా అరుణ**

**ధర్మారం,డిసెంబర్ 7(ప్రజా జ్యోతి న్యూస్):** ధర్మారం మండలంలోని కొత్తపల్లి గ్రామ అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడీ లెర్నింగ్ మేళా వేడుకలో భాగంగా ఇసిసిఇ రోజును నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లలకు గ్రోత్ మానిటరింగ్,తల్లులకు అంగన్వాడీ కేంద్ర సేవల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సాధికారత కేంద్ర కోఆర్డినేటర్ దయా అరుణ మహిళా శిశు సంక్షేమ శాఖ యొక్క సేవలు, మహిళా హక్కులు,పని ప్రదేశాల్లో లైంగిక వేధింపులు, బాల్య వివాహ నిషేధ చట్టం 2006 గురించి వివరించారు.ఆడపిల్ల వయస్సు 18 సంవత్సరాలు నిండక ముందే పెళ్ళి చేసుకున్నట్లయితే వాటి వల్ల కలిగే మానసిక శారీరక ఆర్థిక, అనర్థాలు వివరించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బానోత్ రాజ్య నాయక్,అంగన్వాడీ సూపర్వైజర్ కె.బ్లాండినా, అంగన్వాడీ టీచర్లు కె.మంగ రాణి,బి.రేణుక,గర్భిణీ స్త్రీలు,బాలింతలు పాల్గొన్నారు.



## ముస్తాబాద్‌లో హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో ఘనంగా మహా పడిపూజ



**ముస్తాబాద్, డిసెంబర్ 27 ( ప్రజా జ్యోతి ):** ముస్తాబాద్ పట్టణంలోని హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో వైభవోపేతంగా నిర్వహించారు. ఈ పవిత్ర కార్యక్రమాన్ని శాంతి స్వరూపులు శ్రీశ్రీశ్రీ రాజు గురుస్వామి (ముస్తాబాద్) ఆధ్వర్యంలో ఘనంగా చేపట్టారు. మరియు ఆలయ కమిటీ చైర్మన్ చీటీ జితేందర్ రావు ఈ సందర్భంగా వేద పండితులు శ్యామ్ సుందర్ శర్మ, రాహుల్ గర్గలు శాస్త్రోక్త విధానంలో ప్రత్యేక పూజలు, హోమాలు, అభిషేకాలు నిర్వహించారు. అయ్యప్ప స్వామి 18వ పడి కార్యక్రమం అత్యంత భక్తి వాతావరణంలో సాగింది. కొండ యాదగిరి గౌడ్, కోయ రాము, శ్రీనివాస్ రెడ్డి, రామక ృష?, నారికేల గురు స్వాములు తదితరులు పాల్గొని అయ్యప్ప స్వామికి మహా పడిపూజ చేసి ప్రత్యేక నైవేద్యాలు సమర్పించారు.ఈ మహా పడిపూజ కార్యక్రమంలో ముస్తాబాద్‌తో పాటు పరిసర గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు. భక్తులు "స్వామియే శరణం అయ్యప్ప" నినాదాలతో ఆలయ ప్రాంగణాన్ని మార్మోగించారు. స్వామివారి దర్శనం అనంతరం భక్తులు తీర్థప్రసాదాలు స్వీకరించి, స్వామివారి ఆశీస్సులు పొందారు.కార్యక్రమంలో భాగంగా భక్తుల కోసం అన్నదానం మరియు సాయంత్రం అల్పాహారం కూడా ఏర్పాటు చేశారు. క్రమశిక్షణతో, శాంతియుత వాతావరణంలో మహా పడిపూజ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ మహా పడిపూ జ ద్వారా ముస్తాబాద్ ప్రాంతం సుఖసంతోషాలతో, శాంతి సమ ృద్ధులతో విరాజిల్లాలని గురుస్వాములు ఆకాంక్షించారు.

## గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో మ్యారేజ్ సర్టిఫికెట్ పంపిణీ



**కోనరావుపేట:డిసెంబర్.27(ప్రజా జ్యోతి):** కొనరావుపేట మండలం ధర్మారం గ్రామపంచాయతీ కార్యాలయం లో సర్పంచ్ గా బాధ్యతలు చేపట్టిన మొదటిసారి సర్పంచ్ మిర్యాల్కర్ బాలాజీ వివాహ ధ్రువీకరణ పత్రం (మ్యారేజ్ సర్టిఫికెట్)శనివారం పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఇటీవల వివాహం చేసుకున్న బొంగు నాగరాజు రేణుక దంపతులకు అధికారికంగా మ్యారేజ్ సర్టిఫికెట్ అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, మ్యారేజ్ సర్టిఫికెట్ అనేది ప్రభుత్వపరంగా అత్యంత ముఖ్యమైన పత్రం అని, భవిష్యత్‌లో బ్యాంకు రుణాలు, ప్రభుత్వ పథకాలు, పిల్లల జనన ధ్రువీకరణ వంటి అనేక అవసరాలకు ఇది ఉపయోగ పడుతుందని తెలిపారు. ప్రతి దంపతులు తప్పనిసరిగా మ్యారేజ్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు. ఇందులో గ్రామ కార్యదర్శి శ్రీకాంత్ ఉన్నారు.

## కొండూరు రవీందర్ రావుకు ఘన సన్మానం



**సుల్తానాబాద్ డిసెంబర్ 28 (ప్రజా జ్యోతి):** కరీంనగర్ లోని పద్మనాయక కళ్యాణ మండపంలో శనివారం నిర్వహించిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో కొండూరు రవీందర్ రావును ఘనంగా సన్మానించారు. పెద్దపల్లి జిల్లా సహకార సంఘాల ఉద్యోగుల యూనియన్ ఆధ్వర్యంలో యూనియన్ ప్రతినిధులు రవీందర్ రావును శాలువాతో సత్కరించి మెమొంటో అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా సహకార సంఘాల ఉద్యోగుల యూనియన్ జిల్లా అధ్యక్షుడు కేశెట్టి విక్రమ్, సెక్రెటరీ వల్లకొండ రమేష్‌తో పాటు బూరుగు సంతోష్, గోలి అంజిరెడ్డి, రవీందర్ రెడ్డి, సతీష్, విజేందర్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పలువురు సంఘ నాయకులు మాట్లాడుతూ, సహకార రంగ అభివ ృద్ధికి, సమాజ సేవకు కొండూరు రవీందర్ రావు చేసిన క ృషి అభినందనీయమని కొనియాడారు. భవిష్యత్తులో ఆయన మరింత ఉన్నత స్థానాలకు చేరుకుని, సమాజానికి మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు.

## సర్పంచుల ఫోరం మండల కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

**- రామడుగు మండల అధ్యక్షులుగా ధ్యావ అనంతరెడ్డి - గౌరవ అధ్యక్షులుగా వీర్ల నర్సింగరావు**



**రామడుగు, డిసెంబర్ 27, (ప్రజా జ్యోతి):** రామడుగు మండల సర్పంచుల ఫోరం మండల కమిటీ శనివారం ఏకగ్రీవంగా ఎన్నిక జరిగింది.రామడుగు మండల సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షునిగా లక్ష్మీపూర్ సర్పంచ్ ధ్యావ అనంతరెడ్డి,గౌరవ అధ్యక్షులుగా వీర్ల నర్సింగరావు,ప్రధాన కార్యదర్శిగా మ్యాకల మహేశ్వరి,ఉపాధ్యక్షులుగా గునుకోండ శైలజ,యండి మోయిజ్,కార్యదర్శులుగా నునుగొండ అంజలి,కడారి రాజేష్, కోశాధికారిగా శనిగరపు అంజన్ కుమార్ కార్యవర్గ సభ్యులుగా కత్తి సమత,వేల్పుల మల్లేషం,గాదె మధుకర్ రెడ్డి,బత్తిని భవాని, జాడి శారద,బీమ యశోద లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మండలంలోని పలువురు సర్పంచ్లు ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసుకొని ఎన్నికను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తీర్మాణించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అనంతరెడ్డి మాట్లాడుతూ మండల పరిధిలోని సర్పంచ్ల సమస్యల పరిష్కారానికి క ృషి చేస్తానని అన్నారు. గ్రామ అభివ ృద్ధిలో సర్పంచ్లది క్రియాశీలక పాత్ర అని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి గ్రామాల అభివ ృద్ధికి నిధులు కేటాయించాలని కోరారు. ఈసందర్భంగా ఆయన ఎన్నికకు సహకరించిన సర్పంచ్లకు క ృతజ్ఞతలు తెలిపారు.ఈ సమావేశానికి అల్గి చైర్మన్ ఉప్పుల ఆంజని ప్రసాద్ మాజీ జడ్పిటిసి ఒంటెల మురళిక ృష్ణారెడ్డి మాజీ ఎంపిపి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జవ్వాజి హరీష్ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల ప్రభాకర్ యాదవ్ మాజీ ఎంపీపీ మామిడి తిరుపతి పాల్గొన్నారు.

# పెద్దపల్లి సర్కిల్ కార్యాలయం తనిఖీ

## పెండింగ్ కేసులపై డీసీపీ రామ్ రెడ్డి ఆరా

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 27 (ప్రజా జ్యోతి):** రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయాన్ని డీసీపీ బి. రామ్ రెడ్డి శనివారం ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సర్కిల్ కార్యాలయంలో నిర్వహిస్తున్న సర్కిల్ ఇన్ఫర్మేషన్ బుక్, క్రైం రికార్డు, ప్రాపర్టీ రిజిస్టర్, పిటిషన్ రిజిస్టర్ తదితర రికార్డులను పరిశీలించారు. సర్కిల్ పరిధిలో నమోదవుతున్న గ్రేవ్ కేసులు, అండర్ ఇన్వెస్టిగేషన్‌లో ఉన్న కేసుల సీడీ ఫైళ్లతో పాటు పెండింగ్, ట్రయల్‌లో ఉన్న కేసుల ఫైళ్లను పరిశీలించారు. ముఖ్యంగా పోక్సో కేసుల్లో నిందితులకు శిక్షలు పడేలా నాణ్యమైన దర్యాప్తు జరగాలని, ఎస్ఓపీ ప్రకారం ఇన్వెస్టిగేషన్ చేపట్టాలని అధికారులకు సూచించారు. పెండింగ్ కేసుల వివరాలను అడిగి తెలుసుకున్న డీసీపీ, సర్కిల్ పరిధిలోని పోలీస్ స్టేషన్లను తరచూ తనిఖీ చేయాలని, సిబ్బంది పనితీరును నిత్యం పర్యవేక్షిస్తూ ఉండాలని ఆదేశించారు. రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్లపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలని తెలిపారు. అలాగే శాంతిభద్రతల పరిరక్షణ, గ్రామాల్లో పెట్రోలింగ్, డయల్-100 ఫిర్యాదులపై సత్వర



స్పందన తదితర అంశాలపై సీఐ ప్రవీణ్ కుమార్‌ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా ప్రజలకు సైబర్ నేరాలు, ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి గ్రామంలో సీసీ కెమెరాల ప్రాముఖ్యతను వివరించి, సీసీ కెమెరాల ఏర్పాటు పై ప్రజల్లో చైతన్యం కల్పించాలని అన్నారు. ఈ తనిఖీల్లో పెద్దపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, పెద్దపల్లి ఎస్సై లక్ష్మణరావు, పెద్దపల్లి రూరల్ ఎస్సై మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి కార్యకర్తలు గరం పార్టీ లైన్ తప్పి గ్రూపు రాజకీయాలు చేస్తున్నారు

## అధిష్టానం కార్యకర్తలను పట్టించుకుంటలేదు

**వేములవాడ డిసెంబర్, 27: ప్రజాజ్యోతి.** వేములవాడ రూరల్ బిజెపి కార్యకర్తలు గరం మీద ఉన్నారు. బిజెపి పార్టీ లైన్ తప్పి గ్రూప్ రాజకీయాలు చేస్తున్నారని కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం లో నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉపసర్పంచ్ల సన్మాన కార్యక్రమంలో బిజెపి పార్టీ కార్యకర్తలు వారి ఆవేదనని పంచుకున్నారు. పై స్థాయి నాయకులే గ్రూప్ రాజకీయాలు చేస్తున్నారని మాలాంటి కార్యకర్తలను మధ్యలో అలివేస్తున్నారని అన్నారు. రూరల్ మండలం మాజీ అధ్యక్షులు జక్కుల తిరుపతి ప్రస్తుత అధ్యక్షులు బురుగుపల్లి పరమేష్ ఒకేసారి నూతన సర్పంచులకు సన్మానం కార్యక్రమం నిర్వహించడం గ్రూప్ రాజకీయాలు మరోసారి బయటపడ్డాయి. అధిష్టానానికి ఎన్నిసార్లు విన్నవించుకున్న



పట్టించుకోవడంలేదని ఆరోపించారు. ఏదేమైనా కిందిస్థాయి నాయకులు కార్యకర్తలు బిజెపి అధిష్టానం పై తీవ్ర అసంతృప్తి చెందుతున్నారు.

# మానవత్వానికి నిదర్శనంగా సర్పంచ్ కలకొండ సరోజన-మధుకర్

**వీణవంక, డిసెంబర్ 27 (ప్రజాజ్యోతి):** గ్రామ ప్రజల కష్టసుఖాలను తమవిగా భావిస్తూ ఎప్పుడూ ముందుండే మల్లన్నపల్లి గ్రామ సర్పంచ్ కలకొండ సరోజన%--%మధుకర్ రెడ్డి మరోసారి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. గ్రామానికి చెందిన భాషవేన ఐలయ్య అనారోగ్యంతో మృతి చెందగా, విషయం తెలుసుకున్న వెంటనే సర్పంచ్ ఉపసర్పంచ్, వార్డు సభ్యులతో కలిసి మృతుడి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. దుఃఖంలో ఉన్న కుటుంబానికి ధైర్యం చెప్పడంతో పాటు, దహన సంస్కారాల నిమిత్తం తమ వంతుగా రూ.5,000 ఆర్థిక సహాయం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. ప్రజాప్రతినిధి అంటే అధికారమే కాదు, అవసర సమయంలో ప్రజలకు అండగా నిలవడమేనని మరోసారి నిరూపించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మండల రాజు, వార్డు సభ్యులు



మండల ప్రశాంత్, మోటిక జమున, కనవేనా ఐలయ్య, మండల గగన, ఉమ్మెత్తుల లత, గాజుల సదయ్య, గాజుల సతీష్, మండల గట్టయ్య, పోతరేణి రవి, కాగిత కొమరయ్య, మాజీ సర్పంచ్ బొబ్బల విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# రాచర్ల బాకూరు పల్లె సర్పంచ్ కాంగ్రెస్ పార్టీలో చేరిక

**ఎల్లారెడ్డిపేటడిసెంబర్27(ప్రజాజ్యోతి) :** ఎల్లారెడ్డిపేట మండలంలోని నూతనంగా ఏర్పాటైన గ్రామపంచాయతీ రాచర్ల బాకుర్పల్లె కు చెందిన బొద్దు జయశ్రీ భాగ్యరాజ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సమక్షంలో శనివారం రోజు పార్టీలో చేరినట్టు ప్రకటించారుకందువా కప్పి సర్పంచ్ పార్టీలకు ఆహ్వానించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ విధానాలు రేవంత్ రెడ్డి



పరిపాలన దక్షతకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్టు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు లక్ష్మారెడ్డి ,మార్కెట్ కమిటీ చైర్మన్ సహారా బేగం బాకూరు పల్లె ఉపసర్పంచి పడగల రవీందర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఖని లో జె ఎ సి మౌన ప్రదర్శన



**గోదావరిఖని , డిసెంబర్ 27(ప్రజా జ్యోతి):** సిరిశెట్టి మల్లేష్ కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ సేవ్ రామగుండం జె ఎ సి ఆధ్వర్యంలో వివిధ రాజకీయ పక్షాలు,కార్మిక సంఘాలు,అంబేద్కర్ సంఘం నాయకులు గోదావరిఖనిలో మౌన ప్రదర్శన నిర్వహించారు. శనివారం స్థానిక ప్రధాన చౌరస్తా నుండి కళ్యాణ్ నగర్,లక్ష్మీ నగర్ మీదుగా దీక్షా స్థలం వరకు ప్రదర్శన సాగింది. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ అనుమతులు ఉండి అక్రమంగా కూల్చివేయబడిన సిరిశెట్టి మల్లేష్ కుటుంబానికి రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ స్పందించి వెంటనే పక్కా ఇల్లు కట్టించి ఇవ్వాలని,రామగుండంలో జరుగుతున్న అక్రమకూల్చివేతలను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. అభివృద్ధికిజెఏసివ్యతిరేకంకాదనిచట్టానికిలోబడిప్రభుత్వం,ఎమ్మెల్యే,అధికారులు పనిచేయాలని,రూ.కోట్లతో అభివృద్ధి అని చెబుతున్న కాంగ్రెస్ నాయకులు దానిలో ఒక్క శాతం రూ.10కోట్లను తెచ్చిస్తే భూములు,ఇండ్లు కోల్పోయిన బాధితులకు నష్టపరిహారం చెల్లించవచ్చునని,తక్షణమే అభివృద్ధి ప్రణాళికను ప్రజల ముందు ఉంచి చర్చించాలని,ప్రజల సంఘీభావంతో జరిగే అభివృద్ధికి ఎవరు అడ్డుపడరని ఉదౌటించారు. ప్రజాస్వామ్యంలో ప్రజలను మెప్పించి ఒప్పించి అభివృద్ధి చేస్తే ప్రతిపక్షాలు ఆందోళనలకు దిగాల్సిన అవసరం లేదన్నారు. సేవ్ రామగుండం జేఏసీ కోఆర్డినేటర్స్ పర్లపల్లి రవి,కొండపర్తి సంజీవ్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ,కార్మిక పక్షాల నాయకులు అంబేద్కర్ సంఘం నాయకులు రాజేష్,బొంకూరు మధు,బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్,రాష్ట్ర నాయకులు కౌశిక హరి,ఎన్.మారుతి,మూల విజయా రెడ్డి,గోపు ఐలయ్య యాదవ్,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేరుగు హనుమంత్ గౌడ్,జిల్లా ప్రధాన కార్యదర్శి కోమల మహేష్,రామగుండం నియోజకవర్గం ఇంచార్జ్ కందుల సంధ్యారాణి,బిజెపి నాయకులు జక్కుల నరహరి,పిడుగు కృష్ణ,మూకిరి రాజు,ఆకుల శశి కుమార్,జనసేన నాయకులు ఆశ్రిత్ గౌడ్‌హెచ్ఎంఎస్ నాయకులు తోట వేణు,ఐఎఫ్టియు నాయకులు ఐ.కృష్ణ,రాజేశం,న్యూ ఇండియా పార్టీ నాయకులు లక్ష్మణ్,జెవి రాజు,మాజీ కార్పొరేటర్లు కృష్ణవేణి,జనగామ కవిత,సరోజిని పాల్గొన్నారు.

# గొర్రెలకు నట్టల నివారణ మందులు పంపిణీ

**ధర్మారం,డిసెంబర్ 27(ప్రజా జ్యోతి న్యూస్):** ధర్మారం మండలం చామనపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ వేల్పుల రేవతి నాగరాజు మేకలు,గొర్రెలకు నట్టల నివారణ మందులు వేశారు. నట్టల నివారణ మందుల పంపిణీకి పశు వైద్యాధికారి డాక్టర్ అజయ్ కుమార్ ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ రేవతి మాట్లాడుతూ గొర్రెల కాపలాదారులు గొర్రెలకు అనారోగ్యం కాకుండా ముందస్తుగా నట్టల నివారణ మాత్రలు వేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ తీగుళ్ల కవిత సతీష్ రెడ్డి,వార్డు సభ్యులు మందపెల్లి సాయిరాం,రాపెల్లి శ్రీకాంత్,బేధగం హారిక అంజన్న,తీగుళ్ల రవళి కిరణ్ రెడ్డి,దాసరి సాగర్,సొసైటీ కమిటీ అధ్యక్షులు నిట్టు రాయలింగు, గొర్ల కాపరులు పాల్గొన్నారు.




## ఆర్డీఓ జన్మదిన సందర్బంగా పేదలకు బియ్యం పంపిణీ



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), డిసెంబర్ 27:** మంచిర్యాల ఆర్డీఓ శ్రీనివాసరావు జన్మదినాన్ని పురస్కరించుకుని కన్నాల గ్రామంలో సేవాకార్యక్రమాలు నిర్వహించారు. గ్రామానికి చెందిన బుజ్జక్క ఏ కాసర్ల రాజేశ్వరి (మొదటి వార్డు మెంబర్) ఆధ్వర్యంలో పేద కుటుంబాలకు బియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా దేవి లక్ష్మీనరసయ్య మాట్లాడుతూ, శ్రీనివాసరావు రామగుండం ఎంఆర్ఓగా పనిచేసిన సమయంలో ప్రజల్లో మంచి పేరు సంపాదించుకున్న అధికారిగా గుర్తింపు పొందారని తెలిపారు. తన జన్మదినాన్ని సేవా కార్యక్రమాల ద్వారా జరుపుకోవడం ప్రశంసనీయం అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, వార్డు సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## వైభవంగా ఫర్హాన్-రిదా రిసెప్షన్

**ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మక్కన్ సింగ్**



**ఎన్టిపిసి ,(ప్రజాజ్యోతి), డిసెంబర్ 27 :** ఎన్టీపీసీ నరసింహ గార్డెన్‌లో శనివారం రాత్రి అహమ్మద్ బాబా కుమారుడు ఫర్హాన్ వివాహ రిసెప్షన్ వేడుక కన్నుల పండువగా జరిగింది. ఈ వేడుకకు రామగుండం శాసనసభ్యులు మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ ముఖ్య అతిథిగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.?ఈ సందర్భంగా ఎమ్మెల్యేతో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు వధూవరులకు పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్టీపీసీ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు, 3వ డివిజన్ అధ్యక్షులు లంబ కిషన్ రెడ్డి, 4వ డివిజన్ అధ్యక్షులు బొడిగె భారత్ గౌడ్, 2వ డివిజన్ అధ్యక్షులు మడిపల్లి మల్లేష్ ,పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు కంది ఆంజనేయులు, నాయకులు మెరుగు అభిషేక్, సీనియర్ నాయకులు నరసింహారెడ్డి, ఎండి సలీం, రాజనర్సు తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకోండి

**అతిక్రమిస్తే ఉపేక్షించేది లేదు...సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ గౌడ్**

**ఎల్లారెడ్డిపేట డిసెంబర్ 27 (ప్రజా జ్యోతి ):** ఎల్లారెడ్డిపేట మండల పరిసర ప్రాంతాల ప్రజలకు పోలీసు వారి విజ్ఞప్తి చేస్తూ ఒక ప్రకటన విడుదల చేశారు .డిసెంబర్ 31 రోజున నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకోవడానికి ఎలాంటి అభ్యంతరం లేదు కానీ ఇతర వ్యక్తులకు ఇబ్బందికరంగా గాని అధిక శబ్ద కాలుష్యాన్ని డిజె సౌండ్ లో వినియోగిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదు వేడుకలు నిర్వహించిన సందర్భంలో పోలీస్ అనుమతి తప్పనిసరి అవసరమని లేనిచో కఠిన చర్యలు తీసుకుంటామని డ్రంక్ అండ్ డ్రైవ్ లు గాంజా డ్రగ్స్ లాంటి మాదక పదార్థాలు వినియోగించితే స్పెషల్ పార్టీలు పరీక్షలు నిర్వహిస్తాం. . బహిరంగ ప్రదేశాలలో మందు సేవించిన రాత్రివేళ మైనర్లు వాహనాలు నడిపించి అధిక శబ్ద కాలుష్యం నిర్వహించిన కేసులు నమోదు చేస్తామనిఒక ప్రకటనలో తెలిపారు.



# కమిషనరేట్ పరిధిలో గణనీయంగా నేరాలు తగ్గాయి

**ప్రజా భద్రత, నేర నియంత్రణలో పోలీసుల పనితీరు మెరుగుదల**

**రామగుండం సిపి కిషోర్ ఝా**



**పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), డిసెంబర్ 27:** 2025 సంవత్సరంలో రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో లాభం కోసం హత్యలు, దోపిడీలు, పగలు%--%రాత్రి గ ృహాల్లో జరిగే దొంగతనాలు, హత్యకు సమానమైన నేరాలు, అల్లర్లు, అత్యాచారాలు, మోసాలు, హత్యాయత్నాలు వంటి ప్రధాన నేరాలు గత సంవత్సరం 2024తో పోలిస్తే గణనీయంగా తగ్గాయని పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. ఇది సమర్థవంతమైన ముందస్తు పోలీసింగ్, పటిష్టమైన నిఘా వ్యవస్థ, సాంకేతిక పరిజ్ఞాన వినియోగం, శాఖల మధ్య మెరుగైన సమన్వయం వల్ల సాధ్యమైందని పేర్కొన్నారు.అపహరణలు, తీవ్రమైన గాయాల కేసులు, సాధారణ దొంగతనాల్లో స్వల్ప పెరుగుదల ఉన్నప్పటికీ, నిరంతర పర్యవేక్షణ, పోలీసుల పెట్రోలింగ్, సీసీ కెమెరాల ఏర్పాటు, ఆకస్మిక వాహన తనిఖీలు, ప్రజలతో సమన్వయం, అవగాహన కార్యక్రమాల ద్వారా నేరాల గుర్తింపు, దర్యాప్తు, స్పందన మరింత బలోపేతమైందన్నారు. దీని ఫలితంగా ప్రజా భద్రత పెరిగి, పోలీసులపై ప్రజల విశ్వాసం మరింత బలపడిందని తెలిపారు.**ఆస్తి రికవరీలో 22 శాతం వ ృద్ధి:**2025లో దొంగిలించిన ఆస్తుల రికవరీ శాతం గత ఏడాదితో పోలిస్తే 22 శాతం పెరిగిందన్నారు. నిందితుల కదలికలపై నిరంతర నిఘా, జైలు నుంచి విడుదలైన వారిపై ఫాలోఅప్ చర్యల వల్ల ప్రజలకు ఆస్తి నష్టం తగ్గిందన్నారు.**నూతన సంవత్సర లక్ష్యాలు:**నూతన సంవత్సరంలో నేర నియంత్రణ, శాంతిభద్రతలు, మహిళల భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రత్యేక ద ృష్టి సారిస్తామని తెలిపారు. గంజాయి, మత్తు పదార్థాల రహిత రామగుండం కమిషనరేట్ నిర్మాణమే లక్ష్యమని స్పష్టం చేశారు.**ఎన్నికల బందోబస్తు విజయవంతం:**ఎంఎల్సీ ఎన్నికలు-2025, గ్రామపంచాయతీ ఎన్నికలు-2025 సందర్భంగా రామగుండం కమిషనరేట్ పరిధిలో పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసి, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలను విజయవంతంగా నిర్వహించామని సీపీ తెలిపారు. ఎన్నికల సమయంలో భారీగా మద్యం, గంజాయి, ఉచితాలు, నగదు స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు.**భారీ నేరాల ఛేదన:**చెన్నూర్‌లోని ఎస్‌బిఐ బ్యాంకు బంగారు రుణాల మోసంలో 20 కిలోలకుపైగా బంగారం పూర్తిగా రికవరీ చేయడంతో పాటు, కోట్ల రూపాయల నగదు దుర్వినియోగాన్ని గుర్తించినట్లు తెలిపారు. జన్నారం ప్రాంతంలో సిమ్‌బాక్స్ ఏర్పాటు చేసి సైబర్ మోసాలకు పాల్పడిన ముఠాను ఛేదించి, నిందితులను అరెస్ట్ చేసినట్లు పేర్కొన్నారు.**మావోయిస్టుల లొంగుబాటు:**రామగుండం పోలీసుల ఎదుట ఇద్దరు సీనియర్ మావోయిస్టు నాయకులు లొంగిపోయారని, ప్రభుత్వం అందిస్తున్న పునరావాస పథకాలు ఫలితాన్నిస్తున్నాయని తెలిపారు.మహిళలు, పిల్లల రక్షణకు ప్రాధాన్యంషీటీమ్‌ల ద్వారా మహిళా భద్రతకు పెద్దపీట వేస్తున్నామని, ఆపరేషన్ స్మైల్, ముస్కాన్ కార్యక్రమాల ద్వారా బాల కార్మికులను రక్షించి కుటుంబాలకు అప్పగించినట్లు తెలిపారు.**సైబర్ నేరాలపై అప్రమత్తత:**సైబర్ నేరాల్లో బాధితులకు కోట్ల రూపాయలు రికవరీ చేసి తిరిగి ఇప్పించినట్లు వెల్లడించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి, ఏ చిన్న సమాచారం అయినా పోలీసులకు అందించాలని సీపీ పిలుపునిచ్చారు.ప్రజలు పోలీస్ శాఖతో కలిసి పనిచేస్తేనే శాంతియుత, సురక్షిత సమాజం సాధ్యమవుతుందని పోలీస్ కమిషనర్ పేర్కొన్నారు.

# జీవాల ఆరోగ్యానికి నట్టల నివారణ మందులు వేయాలి

**జి ఎం పి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కాల్వ సురేష్**



**తిమ్మాపూర్ డిసెంబర్ 27( ప్రజాజ్యోతి ):** గొర్రెలు,మేకల ఆరోగ్యంగా ఎదగాలంటే నట్టల నివారణ మందులు తప్పకుండా వేయించాలని గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం (జీ ఎం పీ యస్) జిల్లా ప్రధాన కార్యదర్శి కాల్వ సురేష్ అన్నారు. తిమ్మాపూర్ మండల పరిధిలోని నేదునూర్ గ్రామంలో శనివారం గొర్రెలు మేకలకు మండల పశు వైద్య అధికారులు నట్టల నివారణ మందులు పంపిణీ చేశారు. ముందుగా నేదునూర్ గ్రామ సర్పంచ్ కనకం లక్ష్మి కొమురయ్య గొర్రెలకు నట్టల నివారణ మందులు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కాల్వ సురేష్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా గొర్రెలు మేకల కు పశు వైద్య అధికారులు ఉచిత నట్టల నివారణ మందులు పంపిణీ చేయడం మంచి పరిణామం అన్నారు. గొర్రెలు మేకల పెంపకం దారులు సంఘం(జీ ఎం పీ యస్)నుండి అనేక పోరాటాల ఫలితంగా మూడు సంవత్సరాల తరువాత ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం స్పందించి నట్టల నివారణ మందులు పంపిణీ చేస్తుంది అని అన్నారు. జీవాలు ఆరోగ్యంగా ఉండి మంచి మాంసం ఉత్పత్తి జరగాలంటే గొర్రెలు మేకల కు నట'ల నివారణ వ ం ద ు ల ు త ప ్ప క ు ం డా వేయించాలని గొల్ల కు ర ు మ ల కు పిలుపు నిచ్చారు. ప్రభుత్వం నుంచి వచ్చే ఉచిత వ ం ద ు ల ు నన్నింటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.రాష్ట్ర వ్యాప్తంగా గొర్రెలు మేకలకు ప్రభుత్వమే ఇన్సూరెన్స్ కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారి డాక్టర్ సురేందర్ రెడ్డి, కనుకం కొమురయ్య,గ్రామ సహకార సంఘం ఉపాధ్యక్షుడు కాల్వ రాజయ్య , డైరెక్టర్ లు కాల్వ మల్లయ్య,మల్లేత్తుల బాలయ్య, కాల్వ రాజు, సభ్యులు కాల్వ కనుకయ్య, కాల్వ అయిలయ్య,మల్లేత్తుల దమ్మయ్య, కాల్వ కనుకయ్య, కాల్వ శ్రీనివాస్, అవురగాణి లక్ష్మన్, కాల్వ కుమార్, నేదునూరి ఎల్లయ్య , సిబ్బంది కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్డీఓ గా పదోన్నతి పొందిన తహసిల్దార్ పుల్లూరి జగదీశ్వర్ రావు కు సన్మానం

**ఎంపీడీవో కలికోట రామ్మోహన చారి**



**కాల్వ శ్రీరాంపూర్ డిసెంబర్ 28 (ప్రజా జ్యోతి):** కాలువ శ్రీరాంపూర్ తహసిల్దార్ గా విధులు నిర్వహిస్తున్న పుల్లూరి జగదీశ్వర్ రావు ఆర్డీవో గా పదోన్నతి పొందారు ఆయనను ఎంపీడీవో కలికోట రామ్మోహన చారి మోట్లపల్లి సెక్రటరీ మహేందర్ రెడ్డిలు శాలువాలతో శనివారం రోజున ఘనంగా సత్కరించారు ఈయన వెంట వివిధ గ్రామాల గ్రామ సెక్రెటరీ పాల్గొన్నారు.

# సహకార సంఘం లో డిసిసిబి చైర్మన్ కొండూరు రవీందర్ సేవలు చిరస్మరణీయం

**మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వరరావు**



**జమ్మికుంట,డిసెంబర్27 ( ప్రజాజ్యోతి ):** సహకార ఉద్యమాన్ని ప్రజలకు మరింత చేరువ చేసి, రైతుల ఆర్థిక అభ్యున్నతికి తన వంతు క ృషి చేసిన డిసిసిబి చైర్మన్ కొండూరు రవీందర్ సేవలు చిరస్మరణీయమని జమ్మికుంట మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వరరావు అన్నారు. కరీంనగర్ లో డిసిసిబి చైర్మన్ కొండూరు రవీందర్ పదవి విరమణ సందర్భంగా శాలువతో ఘనంగా సన్మానించారు. అనంతరం రాజేశ్వరరావు మాట్లాడుతూ.. డిసిసిబి చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన నాటి నుండి సహకార బ్యాంకింగ్ వ్యవస్థను బలోపేతం చేయడమే లక్ష్యంగా ముందుకు సాగిన కొండూరు రవీందర్, రైతులకు సులభంగా రుణాలు అందేలా పలు సంస్కరణలకు శ్రీకారం చుట్టారని,కరీంనగర్ డిసిసిబి బ్యాంక్ 400 కోట్ల టర్నోవర్ నుంచి ఎనిమిది వేల కోట్ల టర్నోవర్ కు ఎదిగిందని కొనియాడారు. రుణాల మంజూరులో పారదర్శకత, వేగవంతమైన సేవలు, బ్యాంకుల పనితీరులో ఆధునీకరణ వంటి చర్యలతో సహకార సంఘాలకు కొత్త దిశను చూపించారు. ప్రత్యేకించి చిన్న, సన్నకారు రైతుల అవసరాలను గుర్తించి తక్కువ వడ్డీ రుణాలు, పంట రుణాల సకాలంలో మంజూరు, రుణాల పునర్వ్యవస్థీకరణ వంటి కార్యక్రమాలతో రైతుల మనసు దోచుకున్నారు. సహకార సంఘాల అభివ ృద్ధి కోసం సిబ్బందికి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు, డిజిటల్ బ్యాంకింగ్ సేవలను విస్తరించడంలో కీలక పాత్ర పోషించారని అన్నారు.రైతు సంక్షేమమే లక్ష్యంగా, సహకార సంఘాల అభివ ృద్ధికి అహర్నిశలు శ్రమించిన డిసిసిబి చైర్మన్ కొండూరు రవీందర్ సేవలు సహకార చరిత్రలో ఎప్పటికీ చిరస్మరణీయంగా నిలిచిపోతాయని పేర్కొన్నారు.

# జీవో-252ను వెంటనే సవరించాలి జర్నలిస్టుల ఆందోళన

**- అదనపు కలెక్టర్‌కు వినతి**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 27 (ప్రజా జ్యోతి):** జర్నలిస్టుల హక్కులను కాలరాసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో-252ను వెంటనే సవరించాలని పెద్దపల్లి జిల్లా టీయూడబ్ల్యూజే హెచ్-143 జర్నలిస్టులు డిమాండ్ చేశారు. అక్రెడిటేషన్ కార్డుల విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న ద్వంద్వ వైఖరిని విడనాడాలని కోరుతూ కలెక్టరేట్ కార్యాలయం ముందు జర్నలిస్టులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం పెద్దపల్లి అదనపు కలెక్టర్ వేణుకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా టీయూడబ్ల్యూజే హెచ్-143 టెంజు జిల్లా అధ్యక్షుడు కొట్టె సధానందం, టీయూడబ్ల్యూజే హెచ్-143, భారత జర్నలిస్టుల సంఘం (ఐజేయూ) జాతీయ మండలి సభ్యుడు అంకరి ప్రకాష్, నాయకులు ఎర్రోజు వేణులు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో సుమారు 23 వేల అక్రెడిటేషన్ కార్డులు ఇచ్చారని, కానీ నూతన జీవో అమలులోకి వస్తే అవి 10 వేలకుపైగా కార్డులకు కోత పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.గతంలో నియోజకవర్గ స్థాయిలో రిపోర్టర్లకు అక్రెడిటేషన్ కార్డు ఉండేదని, ఇప్పుడు దానిని రద్దు చేసి రాష్ట్ర, జిల్లా, మండల స్థాయిల్లో మాత్రమే కార్డులు ఇవ్వాలని నిర్ణయించడం దారుణమని విమర్శించారు. అలాగే గతంలో జనరల్, క్రీడలు, సాంస్కృతికం, సినిమా, కార్టూనిస్టులకు ప్రత్యేక కోటా ఉండేదని, ప్రస్తుతం ఆ కోటాలను రద్దు చేసి ఫ్రీలాన్స్ కోటాలోనూ కార్టూనిస్టులకే పరిమితం చేయడం సరికాదన్నారు. దీనిపై ప్రభుత్వం పునరాలోచన చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్రస్థాయి అక్రెడిటేషన్‌కు డిగ్రీ విద్యార్హత లేదా ఐదేళ్ల అనుభవం ఉండాలని, జిల్లా, మండల స్థాయి రిపోర్టర్లకు ఇంటర్మీడియట్ విద్యార్హత తప్పనిసరి చేయడం ద్వారా అనుభవాన్ని పక్కనపెట్టారని విమర్శించారు. ఇంతకుముందు పట్టణాలు, మండలాల్లో 50 వేల జనాభాకు ఒక అక్రెడిటేషన్ కార్డు చొప్పున ఇచ్చేవారని, కానీ ఇప్పుడు మండలానికి ఒక్క కార్డు మాత్రమే ఇస్తామని జీవోలో పేర్కొనడం అన్యాయమని అన్నారు.కేబుల్ చానళ్లకు జిల్లా స్థాయిలో ఇస్తున్న అక్రెడిటేషన్ కార్డులను రద్దు చేయడం పట్ల కూడా తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. గతంలో జిల్లా స్థాయిలో ఇచ్చే కార్డులకు ఎలాంటి ప్రత్యేక హోదా లేకపోయినా, జర్నలిజం అవసరాలకే ఉపయోగించేవారని తెలిపారు. విజిటింగ్ కార్డులు, లెటర్‌హెడ్లపై 'తెలంగాణ ప్రభుత్వానికి అక్రెడిటెడ్' అనే పదాలు వాడరాదని పేర్కొనడం సరికాదన్నారు. ఈ జీవో చిన్న పత్రికలను పూర్తిగా దెబ్బతీసే విధంగా ఉందని, మూలిగే నక్కపై తాటి కాయ పడ్డట్లుగా చిన్న పత్రికలపై కక్ష సాధింపు ధోరణిగా ఉందని ఆరోపించారు.ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో కఠిన నిబంధనలతో అక్రెడిటేషన్ నియమాలు రూపొందించారని, ప్రభుత్వం తక్షణమే దీనిపై పునరాలోచన చేసి జీవో-252ను సవరించాలని జర్నలిస్టులు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే హెచ్-143 టెంజు జిల్లా ప్రధాన కార్యదర్శి ముద్దసాని సమ్మయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు కాల్వ రమేష్, జిల్లా నాయకులు తిర్రి తిరుపతి గౌడ్, కీర్తి రమేష్, దొమ్మటి రాజేష్, ఎన్టీ తివారి, అర్కుటి మల్లేష్ యాదవ్, చిలపు కిషన్, కొయ్యడ తిరుపతి, తూర్పాటి శ్రీనివాస్, దుర్గం లక్ష్మణ్, తిర్రి సుధాకర్ గౌడ్, మార్వాక అంజి, డీఎల్ఎన్ చారీ, ఓం ప్రకాష్, షకీల్‌తో పాటు పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి సబ్‌జూనియర్ సాఫ్ట్‌బాల్‌కు రైజింగ్ సన్ విద్యార్థి ఎంపిక




**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, (ప్రజా జ్యోతి), డిసెంబర్ 27:** పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలో ఈనెల 7వ తేదీన ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాల మైదానంలో జిల్లా సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి సబ్‌జూనియర్ సాఫ్ట్‌బాల్ పోటీల్లో రైజింగ్ సన్ పాఠశాల విద్యార్థి ఫైజాన్ అత్యుత్తమ ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు.ఈనెల 27, 28, 29 తేదీలలో మెదక్ జిల్లా మనోహరాబాద్‌లో జరగనున్న రాష్ట్రస్థాయి సబ్‌జూనియర్ సాఫ్ట్‌బాల్ పోటీల్లో ఫైజాన్ ప్రాతినిధ్యం వహించనున్నట్లు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు తగురం తిరుపతి తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండెంట్ సయీద్ అహ్మద్, ప్రధానోపాధ్యాయుడు హకీమ్ ఖాన్ విద్యార్థిని అభినందిస్తూ, రాష్ట్రస్థాయి పోటీల్లో కూడా ఉత్తమ ప్రతిభ కనబర్చి పాఠశాలకూ జిల్లాకూ మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

# కుల మతాలకు ప్రాతీకగా నిలిచిన అజీజ్



**రామడుగు,డిసెంబర్ 27,( ప్రజా జ్యోతి):** అన్నదానం పరబ్రహ్మస్వరూపం అనే సాంప్రదాయాన్ని నిరూపిస్తూ కులమతాలకు అతీతంగా ముస్లిం సోదరుడు అయ్యప్ప స్వాములకు అన్న ప్రసాదం చేసి ప్రాతికగా నిలిచాడు.ఈ సందర్భంగా రామడుగు మండల కేంద్రంలోని శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ సన్నిధిలో అయ్యప్ప స్వాములకు అన్న ప్రసాదం చేశారు.రామడుగు మండల కేంద్రానికి చెందిన మహమ్మద్ అజీజ్ ఖాన్ మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సమక్షంలో దాదాపు 40 మంది అయ్యప్ప భక్తులకు దేవుని సన్నిధిలో అన్న ప్రసాదం చేపట్టారు..ఇట్టి కార్యక్రమానికి అయ్యప్ప భక్తులు హాజరై కులమతాలకు అతీతంగా తమ గ్రామంలో ముస్లిం సోదరులు ముందుకు రావడం ఆనందం వ్యక్తం చేశారు.

# గౌతమ్ మోడల్ స్కూల్‌లో క్రిస్మస్ వేడుకలు

**వేములవాడ డిసెంబర్, 27:ప్రజ జ్యోతి.** వేములవాడ పట్టణంలోని గౌతమ్ మోడల్ స్కూల్ లో శనివారం పోస్ట్ క్రిస్మస్ వేడుకలు అంబరాన్నంటాయి. పండుగ సెలవుల అనంతరం పాఠశాల పునఃప్రారంభమైన సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి ఈ వేడుకలను ఉత్సాహంగా జరుపుకున్నారు. వేడుకల్లో భాగంగా పాఠశాల ప్రాంగణాన్ని క్రిస్మస్ చెట్లు, నక్షత్రాలు, విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు.ఈ సందర్భంగా విద్యార్థులు శాంటాక్లాస్ వేషధారణలో అలరించడమే కాకుండా, 'జింగిల్ బెల్స్' పాటకు విద్యార్థులు చేసిన న ృత్యాలు అందరిని విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ బూర ఉమా రమేష్ మాట్లాడుతూ.. పండుగలు మన సంస్క ృతిలో అంతరాగేమని,కులమతాలకు అతీతంగా విద్యార్థులందరూ కలిసిమెలిసి వేడుకలు జరుపుకోవడం వల్ల వారిలో సోదరభావం పెరుగుతుందన్నారు. క్రిస్మస్ అందించే ప్రేమ, శాంతి అనే సందేశం ప్రతి విద్యార్థి జీవితంలో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ హరికిషన్, ప్రీ-ప్రైమరీ ఇన్‌ఛార్జ్ విజయలక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# సమస్యల పరిష్కారానికి శ్రీకారం చుట్టిన రాపాక ప్రవీణ్

**మానకొండూర్ డిసెంబర్ 27 (ప్రజా జ్యోతి):** మానకొండూర్ మండలంలోని లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన రాపాక ప్రవీణ్ 3 వ వార్డ్ మెంబర్ గా గెలిచి శనివారం రోజున 3 వ వార్డు ప్రజల సమస్యల పరిష్కారానికి శ్రీకారం చుట్టారు. లక్ష్మీపూర్ గ్రామంలోని 3 వ వార్డు తెనుగుపల్లి ని సందర్శించి పలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సమస్యల పరిష్కారానికి లక్ష్మీపూర్ పంచాయతీ సెక్రటరీ చవాన్ లాల్, మానకొండూర్ ఎలక్ట్రికల్ ఏఈ సత్యనారాయణ లతో కలిసి ఇంటింటికి తిరుగుతూ అందరి సమస్యలు వివరించి సమస్యల పరిష్కారానికి క ృషి చేయాలని అధికారులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు వీర్ల కోటేశ్వర్,ఉప్పు శారదా - రవీందర్ ,కారోబార్ సుంక శ్రీనివాస్, ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటేష్, గ్రామస్తులు ఎడ్ల సురేందర్, అమ్ముల కుమారస్వామి, వీర్ల దిలిప్, వీర్ల తిరుపతి ,శ్రీనివాస్, రవి ,రంగస్వామి, కాల్వ దేవేందర్, మొర్రి రమేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# నూతన సర్పంచులకు సన్మానం

## మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, (ప్రజా జ్యోతి), డిసెంబర్ 27:** పెద్దపల్లి నియోజకవర్గం జూలపల్లి మండలంలోని నూతనంగా ఎన్నికైన గ్రామపంచాయతీ సర్పంచులను మాజీ శాసనసభ్యులు దాసరి మనోహర్‌రెడ్డి సన్మానించారు. జూలపల్లి మండల కేంద్రానికి చెందిన పాతకుల అనూష (జూలపల్లి) ,తొగరు శ్రీనివాస్ (పెద్దాపూర్) ఇటీవల గ్రామ సర్పంచులుగా బాధ్యతలు స్వీకరించగా, ఆయన ఆహ్వానం మేరకు పెద్దపల్లి జిల్లా కేంద్రానికి విచ్చేశారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి నూతన సర్పంచులను మర్యాదపూర్వకంగా ఆహ్వానించి శాలువాలతో ఘనంగా సన్మానించి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాష్ట్ర సమితి మద్దతుతో అభ్యర్థులను గెలిపించిన గ్రామ ప్రజలకు, నాయకులకు, పార్టీ కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలు నమ్మకం ఉంచి అప్పగించిన బాధ్యతలను సద్వినియోగం చేసుకుంటూ గ్రామాభివృద్ధి కోసం నిబద్ధతతో పనిచేయాలని సర్పంచులు, పాలకవర్గ సభ్యులకు సూచించారు. గ్రామ ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సేవ చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్, పటాకుల అనిల్, అంకూస్, శ్రీనివాస్‌లతో పాటు భారత రాష్ట్ర సమితి నాయకులు పాల్గొన్నారు.

# కరీంనగర్ పేరును ప్రపంచ స్థాయిలో నిలిపిన ఘనత కొండూరిదే

## పార్టీలకు అతీతంగా సంఘాలను నడిపించిన నేత ఆయన

**-పుట్ట మధూకర్**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 27 (ప్రజా జ్యోతి):** ఇరవై సంవత్సరాల పాటు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు (డీసీసీబీ) చైర్మన్‌గా సేవలు అందించి కరీంనగర్ పేరును ప్రపంచస్థాయిలో తీసుకెళ్లిన ఘనత కొండూరి రవీందర్‌రావుకే దక్కుతుందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. కరీంనగర్ నగరంలోని పద్మనాయక కళ్యాణ మండపంలో నిర్వహించిన కొండూరి రవీందర్‌రావు వీడ్కోలు సభలో ఆయన పాల్గొని మాట్లాడారు.డీసీసీబీ చైర్మన్‌గా రవీందర్‌రావు పార్టీలకు అతీతంగా సంఘాలను ముందుకు తీసుకెళ్లారని పుట్ట మధూకర్ ప్రశంసించారు. ఆయన మొదటి చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి వీడ్కోలు సభ వరకు తాను రాజకీయాల్లోనే కొనసాగుతున్నానని, ఈ ప్రయాణంలో రవీందర్‌రావుతో కలిసి పనిచేసే అవకాశం రావడం తనకు ఎంతో సంతృప్తిని ఇచ్చిందన్నారు.సహకార సంఘాలను బలోపేతం చేయడంలో కొండూరి రవీందర్‌రావు చేసిన కృషి మరువలేనిదని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో కూడా ప్రభుత్వం సహకార సంఘాలను మరింత బలోపేతం చేసే దిశగా ప్రాధాన్యతనిస్తూ పనిచేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, సహకార సంఘాల నాయకులు, బ్యాంకు అధికారులు, సభ్యులు పాల్గొన్నారు.




# తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

**జమ్మికుంట, డిసెంబరు27 ( ప్రజాజ్యోతి ):** జమ్మికుంట పట్టణంలోని చాణక్య డిగ్రీ కళాశాల లో తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ జమ్మికుంట యూనిట్ సర్వసభ్య సమావేశం జమ్మికుంట శాఖ అధ్యక్షుడు గరిగ చంద్రయ్య అధ్యక్షతన నిర్వహించారు.. ముఖ్య అతిథులుగా కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్, గౌరవ అధ్యక్షుడు కట్ల నాగభూషణ చారి పాల్గొన్నారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జమ్మికుంట యూనిట్ గత రాష్ట్ర ప్రభుత్వము పెన్షనరీ బెనిఫిట్స్ ఏక మొత్తంగా పెన్షనర్స్ అందరికీ తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేస్తూ నూతన పి ఆర్ సి ని జూలై 2023 నుండి అమలు చేస్తూ పెండింగ్ లో ఉన్న ఐదు డిఏ లను వెంటనే విడుదల చేయాలని కోరారు. ఎన్నికల అధికారి చందుపట్ల జనార్ధన్ పరిశీలకులు కట్ల నాగభూషణ చారి ఆధ్వర్యంలో గౌరవ అధ్యక్షుడిగా శీలం మల్లేశం అధ్యక్షుడిగా గరిగ చంద్రయ్య ఉపాధ్యక్షులుగా చందుపట్ల చక్రపాణి జక్కు లక్ష్మయ్య సిహెచ్ సునీత దేవి ఎస్ సారభద్ర స్వామి ప్రధాన



కార్యదర్శిగా బి ఉమాదేవి కోశాధికారిగా కే రామచంద్రం కార్యదర్శులుగా వేల్పు కొండ రామయ్య సిహెచ్ బాబయ్య బి రాజయ్య కాజా మొయినుద్దీన్ జిల్లా కౌన్సిలర్ గా కట్ల నాగభూషణ చారి మేక మల్ల సుధాకర్ మారేపల్లి మొగిలయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు.

# లక్ష్మీపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన డిప్యూటీ డి యం హెచ్ ఓ

**మానకొండూర్ డిసెంబర్ 27 (ప్రజా జ్యోతి) :** ఇటీవల లక్ష్మీపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి, సిబ్బంది అందుబాటులో లేకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన కారణంగా లక్ష్మీపూర్ సర్పంచ్, ఉప సర్పంచ్ గ్రామ ప్రజలు ఆందోళన చేయగ ఇట్టి విషయం తెలుసుకున్న డిప్యూటీ డిఎం హెచ్ ఓ డాక్టర్ రాజగోపాల్ శనివారం లక్ష్మీపూర్



ఆరోగ్య కేంద్రాన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. తనిఖీ చేసి సిబ్బందిని మందలించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీపూర్ ఉప సర్పంచ్ రాపాక ప్రవీణ్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సాయిప్రసాద్, ఎడ్ల సురేందర్,ఉప్పు రవీందర్, వీర్ల కోటేశ్వర్, పాదం సందీప్, వీర్ల దిలీప్,రవి పాల్గొన్నారు.

# పేదలకు సీఎం సహాయనిధి ఊరట..1.07 కోట్ల విలువైన చెక్కుల పంపిణీ

## ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, (ప్రజా జ్యోతి), డిసెంబర్ 27:** పేద ప్రజల వైద్య ఖర్చులకు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎం రిలీఫ్ ఫండ్) ఒక గొప్ప ఊరటగా నిలుస్తోందని పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు అన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఆర్.కే. గార్డెన్స్‌లో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో నియోజకవర్గానికి చెందిన వివిధ గ్రామాల 245 మంది లబ్ధిదారులకు రూ.1,07,57,750 విలువ గల సీఎం సహాయనిధి చెక్కులను ఆయన స్థానిక నాయకులతో కలిసి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ పేదల ఆరోగ్య పరిరక్షణే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. స్వర్గీయ ఎన్టీఆర్ రెండు రూపాయలకే బియ్యం పథకం ప్రవేశపెడితే, ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధనికులతో సమానంగా పేదలు సన్న బియ్యంతో భోజనం చేయాలనే లక్ష్యంతో సన్న బియ్యం పథకాన్ని అమలు చేసి దేశానికే ఆదర్శంగా నిలిచారని అన్నారు. ప్రజల ఆశీర్వాదంతో గెలిచిన తాను ప్రతి క్షణం నియోజకవర్గ ప్రజల సంక్షేమం కోసమే పనిచేస్తున్నానని పేర్కొన్నారు.గత ఏడాది కాలంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో పెద్దపల్లి నియోజకవర్గానికి దాదాపు రూ.1000 కోట్ల విలువైన అభివృద్ధి పనులు మంజూరయ్యాయని తెలిపారు. అవినీతి లేకుండా పారదర్శక పాలన కొనసాగుతోందని చెప్పారు.పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో 24 గంటల అధునాతన వైద్య సేవలు అందుతున్నాయని, 50 పడకల ఆసుపత్రిని 100 పడకలకు విస్తరించామని తెలిపారు. రాష్ట్రంలోనే తొలిసారిగా ప్రతి రోజు వేర్వేరు రంగుల బెడ్‌షీట్లు వినియోగించే విధానాన్ని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రారంభిస్తున్నామని, దీంతో శుభ్రతను సులభంగా గుర్తించవచ్చన్నారు. గత నెలలో పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి వైద్య సేవల విషయంలో రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిచిందని తెలిపారు.ప్రైవేట్ ఆసుపత్రులకు దీటుగా కంటి వైద్య సేవలు, నవజాత శిశు సంరక్షణ కేంద్రం ద్వారా మెరుగైన వైద్యం అందిస్తున్నామని చెప్పారు. భవిష్యత్తులో ప్రభుత్వ ఆసుపత్రిలో సూపర్ స్పెషాలిటీ సేవలు ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. సీఎం సహాయనిధి



దరఖాస్తుల కోసం తన క్యాంపు కార్యాలయంలో అన్ని సౌకర్యాలు కల్పించామని, ప్రజలు స్వేచ్ఛగా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ ఆసుపత్రుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టిందని, ప్రజలందరూ ప్రభుత్వ వైద్య సేవలను వినియోగించుకోవాలని కోరారు. గత పది సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న రేషన్ కార్డులను అర్హులందరికీ మంజూరు చేస్తున్నామని, దేశంలో ఎక్కడా లేనివిధంగా రేషన్ ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని తెలిపారు. సన్న వడ్లకు రూ.500 బోనస్, రైతు భరోసా కింద ఎకరానికి రూ.12 వేల పెట్టుబడి సహాయం అందిస్తున్నామని చెప్పారు.మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.10 లక్షలకు పెంపు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500కే గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ ఇళ్ల వంటి అనేక సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందని తెలిపారు. పెద్దపల్లి జిల్లాకు సన్న వడ్ల బోనస్‌గా రూ.38 కోట్లు చెల్లించగా, అందులో పెద్దపల్లి నియోజకవర్గ రైతులకు రూ.31 కోట్లు అందించామని పేర్కొన్నారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు భారీగా నిధులు కేటాయిస్తున్నామని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని వివిధ గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో అధునాతన వైద్య సేవలు

**-తొలిసారిగా క్లిష్టమైన ఆర్థ్రోస్కోపిక్ శస్త్రచికిత్స విజయవంతం**

**-వైద్య బృందానికి ఎమ్మెల్యే విజయరమణ రావు అభినందనలు**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 27 (ప్రజా జ్యోతి):** పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో ఆధునిక వైద్య సేవలు అందుబాటులోకి వస్తున్నాయని, పేద ప్రజలకు నాణ్యమైన చికిత్స అందించడం ప్రభుత్వ లక్ష్యమని పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు పేర్కొన్నారు. పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో ఇటీవల నిర్వహించిన రెండు క్లిష్టతరమైన శస్త్రచికిత్సలు విజయవంతమవడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. పెద్దపల్లి మండలం రాగినేడు గ్రామానికి చెందిన 51 సంవత్సరాల వ్యక్తి కొంతకాలంగా తీవ్రమైన భుజం నొప్పితో బాధపడుతుండగా, అతనికి ప్రైవేటు ఆసుపత్రికి వెళ్లాల్సిన అవసరం లేకుండా పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలోనే చికిత్స అందించాలని ఎమ్మెల్యే విజయరమణ రావు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్‌కు సూచించారు. ఎమ్మెల్యే సూచనల మేరకు ఆసుపత్రిలో క్లిష్టమైన ఆర్థ్రోస్కోపిక్ శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించారు. ఈ శస్త్రచికిత్స ప్రైవేటు ఆసుపత్రిలో చేయిస్తే దాదాపు రెండు లక్షల రూపాయల వరకు ఖర్చవుతుందని, అయితే ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా నిర్వహించడమే కాకుండా పెద్దపల్లి జిల్లాలో ఇదే తొలిసారి కావడం విశేషమని తెలిపారు. ఈ శస్త్రచికిత్సలో ఆర్థ్రోస్కోపిక్ సర్జన్ డాక్టర్ శశికాంత్‌తో పాటు డాక్టర్ వినయ్, డాక్టర్ భవాని పాల్గొని విజయవంతంగా పూర్తి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వైద్య బృందాన్ని అభినందించారు. అదేవిధంగా పెద్దపల్లి జిల్లా కొత్తపల్లి గ్రామానికి చెందిన 26 సంవత్సరాల నిండు గర్భిణీ మహిళ కవల పిల్లలతో మాతా శిశు ఆసుపత్రికి పురుటి నొప్పులతో రావడంతో ఆమెకు సమగ్ర వైద్య పరీక్షలు నిర్వహించారు. రక్త పరీక్షల్లో రక్తకణాలు కేవలం 50 వేలుగా ఉన్నట్లు గుర్తించడంతో పాటు అధిక రక్తపోటు కూడా ఉన్నట్టు వైద్యులు నిర్ధారించారు. ఈ పరిస్థితిలో శస్త్రచికిత్స అత్యంత క్లిష్టమని వైద్యులు పేర్కొన్నారు. ఈ విషయాన్ని కొత్తపల్లి సర్పంచ్ పెర్క రిబ్కా సంతోష్ ఎమ్మెల్యే విజయరమణ రావుకు తెలియజేయగా, ఆయన వెంటనే స్పందించి గర్భిణీ మహిళకు పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలోనే అత్యవసర శస్త్రచికిత్స చేయాలని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్‌కు సూచించారు. వెంటనే వైద్య బృందం అత్యవసరంగా ఆపరేషన్ నిర్వహించి తల్లి, కవల శిశువుల ప్రాణాలను కాపాడారు. ఈ శస్త్రచికిత్సను డాక్టర్ మిరాజ్ ఫాతిమా, డాక్టర్ భవాని నిర్వహించగా, పుట్టిన కవల శిశువులను ప్రత్యేక శిశు సంరక్షణ విభాగంలో చేర్చారు. తల్లిని అత్యవసర చికిత్స విభాగంలో ఉంచి చికిత్స అందించడంతో పాటు రక్తకణాలు ఎక్కించి ప్రాణాపాయం నుంచి బయటపడేలా చేశారు. ఈ రెండు క్లిష్టమైన శస్త్రచికిత్సలను విజయవంతంగా నిర్వహించిన వైద్య బృందాలను, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్‌ను ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అభినందించారు. పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో ఇలాంటి అనేక క్లిష్టతరమైన ఆపరేషన్లు విజయవంతంగా నిర్వహిస్తున్నందున జిల్లా ప్రజలందరూ ప్రభుత్వ ఆసుపత్రి సేవలను పూర్తిగా వినియోగించుకోవాలని ఆయన ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు.

# వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన పోతుగల్ సర్పంచ్ దంపతులు



**ముస్తాబాద్, డిసెంబర్ 27( ప్రజా జ్యోతి ):** వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గౌరవనీయులు ఆది శ్రీనివాస్ ను ఈ రోజు పోతుగల్ గ్రామ సర్పంచ్ పెద్ది గారి యాదమ్మ-శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గ్రామాభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై వారు చర్చించారు. పోతుగల్ గ్రామంలో మౌలిక సదుపాయాల అభివృద్ధి, రోడ్లు, తాగునీరు, డ్రైనేజీ, ఇతర ప్రజావసరాలపై ప్రభుత్వం నుంచి అవసరమైన సహకారం అందించాలని సర్పంచ్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పోతుగల్ గ్రామ అభివృద్ధికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ భేటీ సౌహార్దపూర్వక వాతావరణంలో సాగగా, స్థానిక ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో సర్పంచ్ పాత్ర కీలకమని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

# బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరిన మల్లన్నపల్లి సర్పంచ్



**వీణవంక, డిసెంబర్ 27, (ప్రజాజ్యోతి ):** వీణవంక మండలం మల్లన్నపల్లి గ్రామ సర్పంచ్ కలకొండ సరోజన--మధుకర్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి వొడితల ప్రణవ్ సమక్షంలో ఆమె కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అభివృద్ధి లక్ష్యంగానే కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు సర్పంచ్ వెల్లడించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందేలా, గ్రామ అభివృద్ధి జరిగేలా కృషి చేస్తామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. హుజురాబాద్ నియోజకవర్గంలో వొడితల ప్రణవ్ నాయకత్వాన్ని బలపరుస్తున్నామని తెలిపారు. గ్రామ అభివృద్ధికి అవసరమైన నిధులు కేటాయించాలని జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రణవ్‌ను కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీణవంక మండల కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నాణ్యత విషయంలో రాజీ లేదు

**రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం**

**ఎమ్మెల్యే విజయరమణ రావు**





**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 27 (ప్రజా జ్యోతి):** గ్రామీణాభివృద్ధి పనుల్లో నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడబోమని పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు స్పష్టం చేశారు. పేదలు, రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన తెలిపారు. శనివారం ఓదెల మండలం కొలనూరు గ్రామంలో సమ్మక్క సారలమ్మల గద్దెల వరకు రూ.95 లక్షల వ్యయంతో నూతన తారు రోడ్డు నిర్మాణానికి, అలాగే కాల్వశ్రీరాంపూర్ మండలం పెద్దరాతుపల్లి, మీర్జంపేట గ్రామాల్లో సమ్మక్క సారలమ్మల గద్దెల వరకు రూ.2 కోట్ల 55 లక్షల వ్యయంతో నూతన బీటీ రోడ్డు నిర్మాణాలకు ఎమ్మెల్యే స్థానిక నాయకులతో కలిసి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్ల నిర్మాణంలో నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు. రైతులు పంటల మార్పిడి విధానాన్ని అనుసరించడం ద్వారా భూసారాన్ని పెంపొందించుకోవచ్చని సూచించారు. రసాయనిక ఎరువుల వినియోగాన్ని తగ్గించి సేంద్రియ ఎరువుల వాడకాన్ని పెంచితే పంటల దిగుబడి మెరుగవుతుందని అన్నారు. ఆయిల్ ఫామ్ పంటల సాగుపై రైతులు దృష్టి సారిస్తే సుదీర్ఘకాలంలో అధిక లాభాలు పొందవచ్చని తెలిపారు. రాబోయే జూన్ నెలలో పెద్దపల్లి నియోజకవర్గ కేంద్రంలో వ్యవసాయ శాస్త్రజ్ఞులతో రైతులకు సదస్సు నిర్వహించి పంటలపై సూచనలు, సలహాలు అందించనున్నట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. రైతు బిడ్డగా రైతుల మేలు కోసమే తన పాలన కొనసాగుతోందని ఆయన పేర్కొన్నారు. ప్రజా పాలనలో అధికారం చేపట్టిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రామాల సమగ్ర అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని పనిచేస్తున్నారని, నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో అభివృద్ధి పనులకు నిధులు కేటాయించి పనులు చేపడుతున్నామని తెలిపారు. కాల్వల ద్వారా సాగునీరు రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అందేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. పంట కోత అనంతరం కొయ్య కాలును కాల్చడం వల్ల భూమి సారవంతం కోల్పోతుందని రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నియోజకవర్గంలోని కాల్వల్లో పిచ్చి మొక్కలను తొలగించి శుభ్రం చేసేందుకు ఉపాధి హామీ పథకం ద్వారా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. గతంలో సమ్మక్క సారలమ్మ దర్శన సమయంలో ప్రజలకు ఇచ్చిన బీటీ రోడ్ల నిర్మాణ హామీని నెరవేర్చేందుకు కోట్ల రూపాయల నిధులతో ముందుకు వచ్చానని చెప్పారు. రోడ్లపై భారీ వాహనాల రాకపోకలను నియంత్రించాలని, 33 అడుగుల వెడల్పుతో రోడ్డు నిర్మాణానికి ఇరుపక్కల రైతులు సహకరించాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ సభ్యులు, ఎంపీపీలు, మార్కెట్ కమిటీ చైర్మన్లు, సింగిల్ విండో చైర్మన్లు, కాంగ్రెస్ పార్టీ మండల, గ్రామ అధ్యక్షులు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కూలీలపై తేనెటీగల దాడి

**కోనరావుపేట: డిసెంబర్.27(ప్రజా జ్యోతి):** వ్యవసాయ పనులు చేస్తుండగా తేనెటీగలు ఒక్కసారిగా దాడి చేయడంతో కూలీలు తీవ్రంగా గాయపడ్డారు. కోనరావుపేట మండలంలోని రామన్నపేట గ్రామానికి చెందిన తడకమడ్ల అరవింద్ రెడ్డి తన వ్యవసాయ పొలంలో 20 మంది కూలీలతో కలిసి వరి నాట్లు వేస్తున్నారు. దీంతో ఒక్కసారిగా రైతు అరవింద్ తన తల్లి సత్తవ్వ పై తేనెటీగలు దాడి చేయడంతో తీవ్రంగా గాయపడ్డారు. కొంత మంది కూలీలపై కూడా దాడిచేశాయని అన్నారు. తీవ్రంగా గాయపడ్డ అరవింద్,సత్తవ్వ లను చికిత్స నిమిత్తం సిరిసిల్ల ఏరియా ఆస్పత్రికి తరలించారు.

# కస్తూరిబాలో అధునాతన సౌకర్యాల కల్పనకు కృషి

## 20 లక్షలతో అదనపు తరగతి గది, టాయిలెట్ల ప్రారంభం-త్వరలోనే మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

### పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు



**సుల్తానాబాద్ డిసెంబర్ 27 (ప్రజా జ్యోతి) :** సుల్తానాబాద్ మండలం భూపతిపూర్‌లోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో 20 లక్షల వ్యయంతో నిర్మించిన అదనపు తరగతి గది, టాయిలెట్లను పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణారావు శనివారం స్థానిక నాయకులతో కలిసిప్రారంభించారు. ఈసందరరేగాఎమ్మెల్యేవిజయరమణారావు ప్రత్యేక అధికారి స్వప్నతో పాటు విద్యార్థినులు ఘన స్వాగతం పలికారు. విద్యార్థినులు ప్రదర్శించిన స్వాగత న ృత్యం, పిరమిడ్ ప్రదర్శనను ఎమ్మెల్యే స్వయంగా వీక్షించి అభినందించారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే మాట్లాడుతూపెద్దపల్లి నియోజకవర్గంలో కస్తూరిబా పాఠశాలలకు తల్లిదండ్రులు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని, సుల్తానాబాద్ మండలంలోని కస్తూరిబా విద్యాలయంనియోజకవర్గంలోప్రత్యేకస్థానం సంపాదించుకుందని పేర్కొన్నారు. ఈ పాఠశాలలో చదువుతున్న 360 మంది విద్యార్థినులకు అన్ని రకాల మౌలిక వసతులు కల్పించేందుకు తనవంతు క ృషి చేస్తానని భరోసా ఇచ్చారు. 10వ, 12వ తరగతుల్లో విద్యార్థినులు మెరుగైన ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయులు చేస్తున్న క ృషి అభినందనీయమని పేర్కొన్నారు. రానున్న విద్యా సంవత్సరంలో విద్యార్థుల సంఖ్యను మరింత పెంచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పాఠశాలలో మంచినీటి సమస్య ఉందని తన ద ృష్టికి తీసుకువచ్చిన నేపథ్యంలో, త్వరలోనే ఆ సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అదనంగా మరో ?20 లక్షలతో మరిన్ని తరగతి గదుల నిర్మాణానికి క ృషి చేస్తానని తెలిపారు. రాష్ట్రంలో యువత మాదకద్రవ్యాలకు బానిస అవుతున్న పరిస్థితిని ద ృష్టిలో పెట్టుకుని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక పోలీస్ విభాగాన్ని ఏర్పాటు చేసి డ్రగ్స్ నిర్మూలనకు చర్యలు చేపట్టారని, తెలంగాణ వ్యాప్తంగా మాదకద్రవ్యాల నియంత్రణకు ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటుందని తెలిపారు. పాఠశాలకు ఏ అవసరం వచ్చినా తనను నేరుగా సంప్రదించవచ్చని, విద్యార్థుల భవిష్యత్ కోసం ఎప్పుడూ ముందుంటానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు ఎంపీడీవో దివ్యదర్శనరావు భూపతిపూర్ సర్పంచ్ పోచంపల్లి చిన్నయ్య, శ్రీరంగారావు, తిరుమలరావు, నామని రాజిరెడ్డి, వీరగోని రమేష్ గౌడ్, చిలుక సతీష్, కల్లేపల్లి జానీ, స్పెషల్ ఆఫీసర్ స్వప్న, కవిత, విజయేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఉపాధ్యాయినీలు, విద్యార్థినులు, స్థానిక ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# వర్కింగ్ జర్నలిస్టులకు నష్టం చేకూర్చే జీవో 252ను వెంటనే సవరించాలి

-అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడిటేషన్ కార్డు అందించాలి

-జర్నలిస్టుల సంక్షేమపై ప్రభుత్వ కాలయాపనను సహించబోము

-జిల్లా అధ్యక్షులు లాయక్ పాషా-రాజన్న సిరిసిల్ల కలెక్టరేట్ ఎదుట 100 మంది జర్నలిస్టులతో భారీ నిరసన




**వేములవాడ డిసెంబర్, 27: ప్రజాజ్యోతి:** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల జారి నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల జారీ చేసిన జీవో నంబర్ 252 జర్నలిస్టుల ప్రయోజనాలకు విఘాతం కలిగించేలా ఉందని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్143) జిల్లా అధ్యక్షులు లాయక్ పాషా ఆవేదన వ్యక్తం చేశారు. జీవోను నిరసిస్తూ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు శనివారం రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ వద్ద చలో కలెక్టరేట్ ఎదుట భారీ నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందరరేగా జిల్లా అధ్యక్షుడు లాయక్ పాషా మాట్లాడుతూ, ప్రభుత్వం విధించిన కొత్త నిబంధనల వల్ల క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న మెజారిటీ జర్నలిస్టులు అక్రెడిటేషన్ కార్డులు పొందే అవకాశాన్ని కోల్పోతారన్నారు. జీవోను రూపొందించిన విధానం జర్నలిస్టుల హక్కులను, సంక్షేమాన్ని కాలరాయడమేనని లాయక్ పాషా మండిపడ్డారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సమయంలో జర్నలిస్టులు తమ ప్రాణాలను, ఉద్యోగాలను పణంగా పెట్టి పోరాడారని, తెలంగాణ రాష్ట్ర సాధనలో ముఖ్య భూమికను పోషించిన జర్నలిస్టు సమాజంపై నేడు ప్రభుత్వం కక్ష గట్టడం సమంజసం కాదని వారు పేర్కొన్నారు. ప్రజా పాలన కొనసాగిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, రాజన్న సిరిసిల్ల జిల్లాకు ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి జర్నలిస్టుల సంక్షేమం ద ృష్ట్యా ఈ జీవోను సవరించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు దాటినప్పటికీ జర్నలిస్టుల సంక్షేమంపై ప్రభుత్వ కాలయాపన విధానం సరైంది కాదన్నారు. 252 జీవోను సవరించాలి. జర్నలిస్టుల సంక్షేమం కోసం సత్వర చర్యలు తీసుకోని ఎడల యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ ప్రధాన కార్యదర్శి మారుతి సాగర్ ల నేత ృత్వంలో భారీ ఆందోళన కార్యక్రమాలకు కార్యాచరణ రూపొందిస్తామని ఆయన హెచ్చరించారు. అనంతరం జిల్లా కలెక్టరేట్ అధికారికి వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే హెచ్ 143 ప్రధాన కార్యదర్శి సామల గట్టు, ఎలక్ట్రానిక్ మీడియా టెన్జూ అధ్యక్షులు ఇరుకుల ప్రవీణ్, ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అజీమ్, గౌరవ సలహాదారులు రాపల్లి సంతోష్ లతోపాటు వివిధ మండలాల ప్రెస్ క్లబ్ ల అధ్యక్షులు, కార్యదర్శులు, జిల్లా కార్యవర్గం, యూనియన్ నాయకులు, సుమారు 100కు పైగా జర్నలిస్టులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాల నిర్మూలనకు అవగాహన

**గోదావరిఖని,( ప్రజా జ్యోతి), డిసెంబర్ 27 :** మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో జిఎం కాలనీలోని అలీఫ్ స్వఛరేద సంస్థ, బ్యూటీషియన్ శిక్షణా కేంద్రంలోని మహిళా సభ్యులకు బాల్య వివాహ నిరోధక చట్టంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.



కార్యక్రమంలో జెండర్ స్పెషలిస్ట్ సుచరిత బాల్య వివాహం చట్ట విరుద్ధం అని వివరించి, సమాజంలో దీన్ని నివారించడానికి ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. "బేటి బచావో, బేటి పడావో" ప్రాముఖ్యత, అమ్మాయికి 18, అబ్బాయికి 21 సంవత్సరాలు నిండక ముందే వివాహం జరిగితే కలిగే మానసిక, శారీరక, ఆర్థిక, సామాజిక నష్టాలను ఆమె వివరించారు. అదనంగా, బాల్య వివాహాలను అరికట్టడానికి ఉపయోగపడే హెల్ప్‌లైన్ నంబర్ 1098, మహిళల కోసం 181 సఖి సెంటర్, లింగ వివక్ష మరియు యువత మత్తు సమస్యలపై 14446 టోల్ ఫ్రీ నెంబర్ వంటి సేవల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎంఈ కౌన్సిలర్ విజయ, ట్రైనర్ కళ్యాణి మరియు స్థానిక మహిళలు పాల్గొన్నారు.

# కృషి విజ్ఞాన కేంద్రం లో డ్రోన్ తో వరి విత్తడం పై ప్రయోగం

**జమ్మికుంట,డిసెంబర్27 ( ప్రజాజ్యోతి ):** జమ్మికుంట క ృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో డ్రోన్ ద్వారా వరి విత్తడం నిర్వహించారు.



కెవికె హెడ్ సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ వెంకటేశ్వరరావు, మాట్లాడుతూ.. డ్రోన్ ద్వారా నేరుగా వరి విత్తే పద్ధతి పై ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ యూనివర్సిటీ సహకారంతో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దింతో నాటు ఖర్చు తగ్గుతుందని, నేరుగా భూమి పై డ్రోన్ తో వేదజల్లడం ద్వారా దిగుబడి ఎలా ఉంటుందో ప్రయోగం పరిశీలన చేస్తున్నట్లు తెలిపారు. వడ్ల ని 8గంటలు నానబెట్టి మళ్ళీ 4గంటలు వడ్లు అరబోసి డ్రోన్ ద్వారా వెదజల్లే పద్దతిలో ప్రయోగం చేశామని అన్నారు. వెదజల్లే పద్దతిలో వరి పంట దిగుబడి బాగా వస్తుందని డ్రోన్ ద్వారా చేసిన ప్రయోగం లో ఎంత దిగుబడి వస్తుందో చూడాలని అన్నారు.. ఈ కార్యక్రమానికి క ృషి విజ్ఞాన కేంద్రం, ఆదిలాబాద్ వారు నోడల్ ఏజెన్సీ గా వ్యవహరిస్తుంది అని తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మండల వ్యవసాయ అధికారి ఖాదర్ హుస్సేన్, క ృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు జె.విజయ్, జి. వేణు గోపాల్, ఎల్.మహేష్, వ్యవసాయ విస్తరణ అధికారులు అచ్యుత్, మహేందర్, రాజేష్, పంతపురి యాదగిరి, ఆర్.ఏ.ఆర్.ఎస్ మధ్య తెలంగాణ మండలి సభ్యులు, వివిధ గ్రామాలు ఆదర్శ రైతులు పాల్గొన్నారు..ద

# మీర్జంపేట్ పెద్ద రాత్పల్లి సమ్మక్క జాతరకు రోడ్లకు శంకుస్థాపన

### ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు

**కాల్వ శ్రీరాంపూర్ డిసెంబర్ 28 (ప్రజా జ్యోతి):** కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మీర్జంపేట్ పెద్ద రాతుపల్లి గ్రామాల్లో గల సమ్మక్క సారలమ్మ జాతర కు వెళ్లేరోడ్ల మరమ్మతు లకు శనివారం రోజున ఆయన శంకుస్థాపన చేశారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ మాజీ జెడ్పీటిసి లంక సదయ్య కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గాజ నవీన సదయ్య వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి వివిధ గ్రామాల సర్పంచ్ లు తదితరులు పాల్గొన్నారు.



# మున్నూరు కాపుజిల్లాఆర్గానైజింగ్ సెక్రటరీని పరామర్శించినమున్నరుకాపు రాష్ట్ర కార్యదర్శి సారా శ్రీనివాస్ పటేల్



**వేములవాడ డిసెంబర్, 27: ప్రజాజ్యోతిః**
వేములవాడ అర్బన్ మండలం, చీర్లవాంఛ గ్రామం కు చెందిన జిల్లా మున్నూరు కాపు ఆర్గానైజింగ్ సెక్రటరీ సందనాల. శ్రీనివాస్ తండ్రి రాజయ్య స్వర్గస్తులయ్యారు.వారిని రాష్ట్ర కార్యదర్శి సారా. శ్రీనివాస్ ఈరోజు పరామర్శించించారు. ఇ కార్యక్రమం లో చిర్లవంచ సర్పంచ్ కొలుగురి. కీరణ్మయి మధు, జిల్లా ప్రచారకార్యదర్శి, బొప్ప. బిక్షపతి, వేములవాడ నియోజకవర్గం పటేల్ సంఘము గౌరవ అధ్యక్షులు వెలిచాలా. మల్లేశం, ప్రధాన కార్యదర్శి బండి. అంజయ్య ప్రధాన కార్యదర్శి చెక్క. దేవయ్య తదితరులు పాలుగోన్నారు.

# నూతన సర్పంచులకు ప్రభుత్వం అండగా ఉంటుంది

## మంత్రి పొన్నం ప్రభాకర్



**కరీంనగర్ బ్యూరో,డిసెంబర్ 28 (ప్రజాజ్యోతి):**
గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనపై నూతనంగా ఎన్నికైన సర్పంచులు ప్రత్యేక ద ృష్టి సారించాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. శనివారం కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కార్యాలయం (ఇందిరా గార్డెన్స్)లో నిర్వహించిన కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి నూతన సర్పంచుల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గ్రామాల్లో శానిటేషన్, స్ట్రీట్ లైట్లు, ప్లాంటేషన్ వంటి పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఎండకాలంలో గ్రామాల్లో తాగునీటి ఎద్దడి రాకుండా ముందస్తు సమీక్షలు నిర్వహించుకోవాలన్నారు.విద్య: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు, టీచర్లు క్రమబద్ధంగా వచ్చేలా చూడాలని తెలిపారు.. ప్రైవేట్ బస్సులు రాకుండా అడ్డుకొని, ప్రతి బిడ్డ ప్రభుత్వ పాఠశాలలోనే చదివేలా ప్రోత్సహించాలని కోరారు.ప్రభుత్వం మౌలిక సదుపాయాలు కల్పించడానికి సిద్ధంగా ఉందని, సర్పంచులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.?కేంద్ర, రాష్ట్ర రాజకీయాలపై విమర్శలుఉపాధి హామీ పథకానికి మహాత్మా గాంధీ పేరును తొలగించి, పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్రం ప్రయత్నిస్తోందని మంత్రి ఆరోపించారు. దీనికి నిరసనగా ప్రతి గ్రామంలోని గాంధీ చౌరస్తాల వద్ద నిరసన తెలపాలని పిలుపునిచ్చారు. అలాగే, కాళేశ్వరం ప్రాజెక్టు వైఫల్యాలపై గత ప్రభుత్వం సమాధానం చెప్పలేక ప్రజలను పక్కదారి పట్టిస్తోందని విమర్శించారు.?చొప్పదండి ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డా. మేడిపల్లి సత్యం మాట్లాడుతూ, గ్రామ ప్రథమ పౌరుడిగా సర్పంచ్‌కు విశేష అధికారాలు ఉంటాయని గుర్తుచేశారు.మంత్రులు, ఎమ్మెల్యేలకు లేని విధంగా సర్పంచులకు నేరుగా నిధులు ఖర్చు చేసే 'చెక్ పవర్' ఉంటుందని తెలిపారు.గత ప్రభుత్వంలో జరిగిన తప్పులు పునరావ ృతం కాకుండా, రాజకీయాలకు అతీతంగా గ్రామాభివ ృద్ధి కోసం పనిచేయాలని కోరారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ. 2 లక్షల రుణమాఫీ, ఇందిరమ్మ ఇళ్లు వంటి పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరవేయాలని సూచించారు.?మాజీ మంత్రి టి. జీవన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో 65-70% పైగా స్థానాల్లో కాంగ్రెస్ మద్దతుదారులు గెలవడం ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమన్నారు. రాజీవ్ గాంధీ ఆశయాల మేరకు స్థానిక సంస్థలను బలోపేతం చేయడమే కాంగ్రెస్ లక్ష్యమన్నారు.ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ బీఆర్ఎస్ చేస్తున్న తప్పుడు ప్రచారాలను సర్పంచులు తిప్పికొట్టాలని, క్షేత్రస్థాయిలో ప్రజలకు వాస్తవాలు వివరించాలనికోరారు.ఎమ్మెల్యేడా.కవ్వంపల్లిసత్యనారాయణమాట్లాడుతూ డ్రైనేజీ, పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, రాబోయే ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో పార్టీ విజయానికి సర్పంచులు వారధిలా పనిచేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



# ఘనంగా యోగాగురువు చిట్యాల బాలయ్య శతవసంత వేడుకలు




**జగిత్యాల టౌన్, డిసెంబర్ 27,ప్రజాజ్యోతిః**
జగిత్యాల జిల్లా మెట్‌పల్లికి చెందిన ప్రముఖ యోగాగురువు చిట్యాల బాలయ్య శతవసంత (100వ జన్మదిన) వేడుకలను ఆయన కుటుంబ సభ్యులు కన్నుల పండువగా నిర్వహించారు. దీర్ఘాయుష్మంతుడైన బాలయ్య జీవితం యోగా, ఆరోగ్యం, సేవకు అంకితమైందనిఈ సందర్భంగా పలువురు కొనియాడారు.వందేళ్ల వయసులోనూ చురుకుగా, ఆరోగ్యంగా ఉండటం యువతకు ఆదర్శమని కుటుంబ సభ్యులు తెలిపారు. యోగ సాధనతో శారీరక-మానసిక ఆరోగ్యం సాధ్యమని ఆయన జీవితమే నిదర్శనమని అన్నారు. ఈ కార్యక్రమంలో బంధువులు, శిష్యులు, గ్రామ పెద్దలు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.శతవసంత వేడుకలో భాగంగా ప్రత్యేక పూజలు నిర్వహించగా, బాలయ్యను ఘనంగా సన్మానించారు. వందేళ్ల ప్రయాణంలో ఎదురైన అనుభవాలను ఆయన పంచుకుంటూ, యోగాభ్యాసాన్ని ప్రతి ఒక్కరూ తమ జీవితంలో భాగం చేసుకోవాలని సూచించారు. ఈ వేడుక మెట్‌పల్లిలో ఉత్సాహభరిత వాతావరణాన్ని సంతరించుకుంది.

# విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ




**మానకొండూర్ డిసెంబర్ 27 (ప్రజా జ్యోతి):**
మానకొండూర్ మండలంలోని కొండపల్కల గ్రామంలో శనివారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా కరీంనగర్ ఎంపీ, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆదేశాల మేరకు విద్యార్థులకు మోడీ గిఫ్ట్ సైకిళ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ మధుసూదనాచారి, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు జి శ్రీదేవి, సర్పంచ్ మాడ లత - తిరుపతి రెడ్డి, బిజెపి పార్టీ మండల అధ్యక్షులు కంది రాజిరెడ్డి, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు గుర్రాల వెంకట్ రెడ్డి, ఫిల్మ్ సెన్సార్ బోర్డు సభ్యులు రంగు భాస్కరాచారి, జిల్లా నాయకులు అంబటి తిరుపతి రాజు, రంగు సంపత్ గౌడ్, శంకరాచారి, అడప రవి, వాసాల భానుచందర్, తుమ్మల భూమేష్, గాజుల రాజు, తదితరులు పాల్గొన్నారు..

# కాంగ్రెస్ నాయకులపై విరుచుకుపడ్డ బిఆర్ఎస్ నాయకులు

**కథలాపూర్, డిసెంబర్ 27(ప్రజాజ్యోతి):**
కథలాపూర్ కాంగ్రెస్ నాయకులపై మండల బిఆర్ఎస్ నాయకులు మాటలతో ఒక్రక్కన విరుచుకుపడ్డారు. వేములవాడ బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావుపై కాంగ్రెస్ మండల నాయకులు చేసిన వ్యాఖ్యలపై ఫైర్ అయ్యారు. ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు గడుస్తున్నా ప్రజలకు అందాల్సిన ప్రభుత్వ పథకాలు అందించకుండా రైతు బంధు విడుదల చేయకుండా ప్రజలని, రైతులను మభ్యపెడుతూ కాల యాపన చేస్తున్నారంటూ ధ్వజమెత్తారు. మండల కాంగ్రెస్ నాయకులు స్థాయిని మరచి మాట్లాడుతున్నారంటూ ఫైర్ అయ్యారు. ఇకనైనా ఒంటెద్దు పోకడలు మానుకోవాలని మాటల చురకలు అంటించారు. కథలాపూర్ మాజీ ఎంపీటీసీ మామిడిపెల్లి రవి, సిరికొండ మాజీ ఎంపీటీసీ దొప్పల హైమావతి జలందర్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ తిట్ల శంకర్, బిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు నల్ల గంగాధర్,ముంజ దశ గౌడ్, ముస్కరి కిరణ్, తీరు జానీ, ఓంకార్ తదితరులు ఉన్నారు. కాగా ఒక పక్క వైద్యం, మరోపక్కన సేవా, పార్టీ కార్యక్రమాలు చేస్తూ ప్రజల్లో దూసుకెళ్తున్న నియోజవర్గ ఇంచార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావుపై కాంగ్రెస్ నాయకులు చేసిన వ్యాఖ్యలపై కౌంటర్ ఇచ్చేందుకు మండలంలో పెద్ద తలయకాయలు స్పందించకపోవడం, మీడియా సమావేశానికి రాకపోవడంతో పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయన్న గుసగుసలు వినిపిస్తున్నాయి.



# రాష్ట్ర ఐఎంఏ మహిళా విభాగం చైర్మన్‌గా డాక్టర్ స్వీతి అనూప్

**- మహిళా వైద్యుల సమస్యల పరిష్కారమే లక్ష్యం స్వీతి అనూప్**

**కోరుట్ల, డిసెంబర్ 27 ప్రజాజ్యోతిః** ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఐఎంఏ తెలంగాణ రాష్ట్ర మహిళా విభాగం చైర్మన్‌గా కోరుట్ల పట్టణానికి చెందిన ప్రముఖ సీనియర్ గైనకాలజిస్ట్ డాక్టర్ స్వీతి అనూప్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ విషయాన్ని తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డా. జి.పి. కిషన్ అధికారికంగా ప్రకటించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మహిళా వైద్యుల సేవలను మరింత బలోపేతం చేయడం, మహిళల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక కార్యక్రమాలు రూపొందించడం లక్ష్యంగా డా. స్వీతి అనూస్ ఎంపిక కావడం పట్ల వైద్య వర్గాల్లో హర్షతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.డా. స్వీతి అనూస్ గతంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా మహిళా వైద్యుల అధ్యక్షురాలిగా కోరుట్ల,మెట్ పల్లి మహిళా వైద్యుల సంఘం అధ్యక్షురాలిగా విజయవంతంగా సేవలు అందించారు. మహిళల ఆరోగ్య సమస్యలపై అవగాహన కార్యక్రమాలు, ఉచిత వైద్య శిబిరాలు, మహిళా వైద్యుల హక్కుల పరిరక్షణలో ఆమె కీలక



పాత్ర పోషించినట్లు పలువురు సీనియర్ వైద్యులు తెలిపారు. ఈ సందరరేగా డా. స్వీతి అనూప్ మాట్లాడుతూ,మహిళల ఆరోగ్య పరిరక్షణతో పాటు మహిళా వైద్యులు ఎదుర్కొంటున్న వ ృత్తిపరమైన సమస్యలపై ప్రత్యేక ద ృష్టి సారిస్తాం. గ్రామీణ ప్రాంతాల్లో మహిళలకు మెరుగైన వైద్య సేవలు అందేలా కార్యాచరణ రూపొందిస్తాం. మహిళా వైద్యుల ఐక్యతే మా బలం అని పేర్కొన్నారు.స్వీతి అనూస్ రాష్ట్ర స్థాయి పదవికి ఎంపిక కావడంపై తెలంగాణ రాష్ట్రంలోని పలువురు ప్రముఖ వైద్యులు, ఐఎంఏ నాయకులు, మహిళా వైద్యులు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. కోరుట్ల పట్టణ వైద్య వర్గాలు, సామాజిక నాయకులు కూడా ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.కోరుట్ల పట్టణానికి చెందిన మహిళా వైద్యురాలు రాష్ట్ర స్థాయిలో కీలక బాధ్యతలు చేపట్టడం పట్టణానికి గర్వకారణంగా నిలుస్తోందని స్థానికులు పేర్కొన్నారు.

# యూరియా బుకింగ్ యాప్ వినియోగంలో జిల్లా రైతులు ముందంజ

**అదనపు కలెక్టర్ బెన్ షాలోమ్**

**జనగామ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 27 (ప్రజాజ్యోతి) :** యూరియా బుకింగ్ యాప్ ద్వారా రైతులకు సులభంగా, పారదర్శకంగా, అవసరానికి అనుగుణంగా యూరియా పంపిణీ జరుగుతుందని అదనపు కలెక్టర్ బెన్ షా లోమ్ అన్నారు.శనివారం అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్‌షోలం , జిల్లా వ్యవసాయ అధికారి అంబిక సోని ఇతర వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి జనగాం, లింగాలఘణపూర్ మండలాల్లోని ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాలను సందర్శించారు. యూరియా బుకింగ్ యాప్ ద్వారా జరుగుతున్న యూరియా విక్రయ ప్రక్రియను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందరరేగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ఎరువుల విక్రయ కేంద్రాల్లో యూరియా సంచులు సరిపడినంతగా అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. అలాగే డీలర్లకు సూచనలు జారీ చేస్తూ, యాప్ ద్వారా బుకింగ్ ఐడి తో రైతు వచ్చిన వెంటనే ఎలాంటి ఆలస్యం చేయకుండా, తక్షణమే యూరియా విక్రయ ప్రక్రియను పూర్తిచేయాలని స్పష్టం చేశారు. బుకింగ్ ఉన్నప్పటికీ విక్రయంలో ఆలస్యం చేయడం లేదా పెండింగ్‌లో ఉంచద్దని హెచ్చరించారు. రైతులు తాము సాగు చేస్తున్న పంటకు మాత్రమే, పంట దశను బట్టి అవసరమైన సమయంలోనే యూరియాను యాప్ ద్వారా బుక్ చేసుకోవాలని రైతులకు విస్త ృత అవగాహన కల్పించాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. రైతులందరూ యూరియా కొనుగోలుకు తప్పనిసరిగా యూరియా బుకింగ్ యాప్‌ను వినియోగించాలన్నారు. జిల్లాలో యూరియా కొరత లేదని, అవసరానికి అనుగుణంగా సరిపడిన నిల్వలు అందుబాటులో ఉంటాయన్నారు. డిజిటల్ సాంకేతికత ద్వారా రైతులకు మెరుగైన సేవలు అందించడంలో, వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేయడంలో జిల్లా యంత్రాంగం క ృషి చేస్తుందన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు అమలు చేస్తున్న ఈ యాప్ ద్వారా రైతులు తమకు సమీపంలోని ఏ అధికారిక ఎరువుల విక్రయ కేంద్రం నుండైనా యూరియాను సులభంగా



బుక్ చేసుకునే సౌకర్యం కలిగిందన్నారు. జిల్లాలో ప్రస్తుతం తగినంత యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని, రైతులు ఎలాంటి ఆందోళనకు లోనుకాకుండా యాప్ ద్వారా బుకింగ్ చేసుకోవచ్చన్నారు. మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, ఎరువుల డీలర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేస్తూ, రైతుల్లో విస్త ృత అవగాహన కల్పించాలని సూచించారు. పంట దశను బట్టి అవసరమైన సమయంలో మాత్రమే యూరియాను బుక్ చేసుకోవాలన్నారు. మొత్తం సీజన్ అవసరాన్ని ఒకేసారి బుక్ చేసుకోవడానికి తొందరపడవద్దన్నారు. రైతులకు స్పష్టంగా తెలియజేయాలని ఆదేశించారు. ప్రత్యేకంగా గమనించదగ్గ విషయం ఏమిటంటే జనగాం జిల్లా రాష్ట్రంలోనే యూరియా బుకింగ్ యాప్ వినియోగంలో ముందంజలో ఉందన్నారు. కేవలం 5 రోజుల వ్యవధిలో (22 డిసెంబర్ 2025 నుంచి 26 డిసెంబర్ 2025 వరకు) జనగాం జిల్లాలో మొత్తం 50,377 యూరియా సంచులు యాప్ ద్వారా బుక్ చేయబడటం రైతుల విశ్వాసాన్ని, యాప్ విజయాన్ని స్పష్టంగా ప్రతిబింబిస్తోందన్నారు. పీపిబి నంబర్ మరియు పంట వివరాలతో సులభంగా బుకింగ్, అందుబాటులో ఉన్న యూరియా కోటా స్పష్టంగా కనిపించడం, సమీపంలోని అధికారిక విక్రయ కేంద్రం ఎంపిక అవకాశం, ఎరువుల దుకాణాల వద్ద రద్దీ తగ్గింపు, అక్రమాలు, ద్వంద్వ విక్రయాలకు అడ్డుకట్ట, రైతుల సమయం మరియు ఖర్చు ఆదా అవుతుందని తెలిపారు.

# ఇసుక క్వారీలలో కాంట్రాక్టర్ల ఆగడాలు అరికట్టాలి

**- బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గంప రాంబాబు**



**వెంకటాపురం డిసెంబర్ 27 (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని ఇసుక క్వారీలలో కాంట్రాక్టర్ల ఆగడాలు అరికట్టాలని బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గంప రాంబాబు శనివారం మీడియా సమావేశంలో తెలిపారు.ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ..ఇసుక క్వారీలకు ఆన్లైన్ ద్వారా వచ్చే లారీలు నిలపడానికి సరైన డంపింగ్ యాడ్లు లేక రోడ్లమీదనే పార్కింగ్ చేస్తున్నారని,అలా చేయడం వలన వచ్చి పోయే వాహనాలు,ప్రయాణికులు,ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.మండలంలో గుంతల మయంగా మారిన ప్రధాన రహదారిని మరమ్మత్తులు చేసిన తర్వాతనే లారీలు నడిపే విధంగా చర్యలు తీసుకోవాలని,మేడారం మహా జాతరలోపు రోడ్ల నిర్మాణం పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.లేని పక్షంలో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా ధర్నాలు చేపడతామని తెలియజేశారు.

# నేరాల నియంత్రణలో పోలీసుల మార్క్

**16.84 శాతం తగ్గిన నేరాలు**

**శాంతియుత వాతావరణంలో ఎన్నికలు**




**కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 28 (ప్రజాజ్యోతి):** శాంతిభద్రతల పరిరక్షణలో కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ 2025 సంవత్సరంలో అదుతేమైన ప్రగతిని సాధించింది. ఆధునిక సాంకేతికత, ప్రజా స్నేహిత పోలీసింగ్ కలయికతో నేరాల గ్రాఫ్‌ను గణనీయంగా తగ్గించగలిగారు. శనివారం వార్షిక నేర సమీక్షను విడుదల చేసిన పోలీస్ కమిషనర్ గౌస్ ఆలంగడిచిన ఏడాదిలో సాధించిన విజయాలను వివరించారు.**తగ్గిన నేరాలు.. పెరిగిన భద్రతః**గత ఏడాదితో పోలిస్తే ఈ సంవత్సరం నేరాల సంఖ్యలో 16.84 శాతం తగ్గుదల నమోదు కావడం విశేషం. ముఖ్యంగా సమాజంపై తీవ్ర ప్రభావం చూపే ఘోర నేరాలు 9.09 శాతం తగ్గాయి. పోలీసులు క్షేత్రస్థాయిలో నిఘా పెంచడం, నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించడం వల్లే ఇది సాధ్యమైందని సీపీ పేర్కొన్నారు.మహిళల భద్రత విషయంలో రాజీ లేని పోరాటం చేస్తోంది కమిషనరేట్. ఈ ఏడాది మహిళలపై నేరాలు 5.18 శాతం తగ్గుముఖం పట్టాయి.నిరంతర నిఘా ద్వారా వేధింపులకు అడ్డుకట్ట వేశాయి. మానవ అక్రమ రవాణా కోరల నుండి 9 మంది బాధితులను సురక్షితంగా రక్షించారు.బాధితులకు తక్షణ న్యాయం, కౌన్సెలింగ్ అందించడంలో కీలక పాత్ర పోషించాయి.మారుతున్న కాలానికి అనుగుణంగా సైబర్ నేరగాళ్లు సవాల్ విసురుతున్నా, కరీంనగర్ పోలీసులు సాంకేతిక పరిజ్ఞానంతో వారిని అడ్డుకున్నారు. సైబర్ బాధితుల నుండి దోచుకున్న రూ. 1.10 కోట్లను రికవరీ చేసి తిరిగి అందజేశారు.పోగొట్టుకున్న 500కు పైగా మొబైల్ ఫోన్లనుసి ఈ ఐ ఆర్ ద్వారా వెతికి పట్టుకుని బాధితులకు అప్పగించారు.?దొంగతనాల నియంత్రణతో పాటు, పోయిన సొత్తును వెనక్కి తీసుకురావడంలో పోలీసులు 24 శాతం వ ృద్ధిని కనబరిచారు. ఈ ఏడాది రూ. 2.04 కోట్ల విలువైన ఆస్తిని స్వాధీనం చేసుకున్నారు.?2025లో జరిగిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ, గ్రామ పంచాయతీ ఎన్నికలను ఎటువంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా పారదర్శకంగా నిర్వహించారు. అలాగే శ్రీరామనవమి, రంజాన్, క్రిస్మస్ వంటి పండుగలను అన్ని వర్గాల ప్రజల సహకారంతో మతసామరస్యంగా నిర్వహించడంలో పోలీసులు సఫలీక ృతులయ్యారు.రోడ్డు ప్రమాదాల నివారణకు ఈ-చలాన్లు, లేజర్ గన్ల వినియోగాన్ని పెంచారు. దాదాపు 3.83 లక్షల ఈ-చలాన్లు నమోదు చేయడం ద్వారా వాహనదారులలో క్రమశిక్షణ పెంచగలిగారు.సాంకేతికతను వాడుకుంటూ, ప్రజలకు చేరువగా ఉంటున్నారు. కరీంనగర్‌ను క్రైమ్ ఫ్రీ నగరంగా మార్చడమే తమ లక్ష్యమన సి పి గౌస్ ఆలం తెలిపారు.ఈ సమీక్షా సమావేశంలో అడిషనల్ డీసీపీలు వెంకటరమణ, భీంరావు, ఏసీపీలు వెంకటస్వామి, విజయకుమార్ తదితర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# ఉచిత నట్టల మందులను సద్వినియోగం చేసుకోవాలి

**సర్పంచ్ భూక్య ఉమామోహన్ నాయక్**

**చెన్నారావుపేట డిసెంబర్ 27 (ప్రజా జ్యోతి):** ఉచిత నట్టల మందులను సద్వినియోగం చేసుకోవాలని గ్రామ సర్పంచ్ భూక్య ఉమా మోహన్ నాయక్ అన్నారు..మాణిక్యం తండా గ్రామ పంచాయతీ పరిధిలో గొర్రెలు మేకలకు ఉచిత నట్టల మందులను గ్రామ సర్పంచ్ భూక్య ఉమా మోహన్ నాయక్ పంపిణీ చేసారు.ఈ సందరరేగా సర్పంచ్ భూక్య ఉమ మోహన్ నాయక్ మాట్లాడుతూ ఉచితంగా అందిస్తున్న నట్టల మందులను పశువుల కాపరులు రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు..పశువులు రోగాల బారిన పడకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యుల సలహా మేరకు మందులను వాడాలని రైతులను కోరారు.